# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 4, మే 2023 | 16 పేజీలు


## రాజన్న ఆలయ అభివృద్ధిపై కేసీఆర్ పట్టుదలతో ఉన్నారు

- దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



2లో...

## రైతులను కదిలిస్తే కన్నీరే

రైతులు అల్లాడుతుంటే కేసీఆర్ ఢిల్లీకి వెళ్లడమా...

ప్రతి గింజ రాష్ట్రం కొనాలి

ప్రతి ఎకరానికి 30 వేల పరిహారం చెల్లించాలి

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్

నాగంపేటలో వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాల పరిశీలన



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** అకాల వర్షాలు వడగండ్ల వానతో రాష్ట్రంలోని రైతులను కదిలిస్తే కన్నీరే మిగిలిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అన్నారు. 15 రోజులుగా రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. 8లో...

## ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి



16లో...

## ప్రతి కార్మికుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



2లో...

- ఆధార్ కార్డు, భవన నిర్మాణ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ఉచిత పరీక్షలు
- కరీంనగర్ జిల్లా ల్యాబ్‌లో కరీంనగర్‌తోపాటు జగత్యాల, రాజన్న, సరిసిల్ల, సిద్దిపేట, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల కార్మికులకు పరీక్షలు నిర్వహిస్తాం
- రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



















# ఉద్యోగస్తులారా.. మీకోసం మేం జైలుకెళ్లేందుకు సిద్ధం





**- మీరంతా బిజెపితో కలిసి పోరాడేందుకు రోడ్డెక్కండి**
**- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ న్యాయబద్ధమే**
**- తక్షణమే వారిని రెగ్యూలరైజ్ చేయాల్సిందే**
**- లంచాలివ్వనిదే కేసీఆర్ ప్రభుత్వంలో ఏ పని కావడం లేదు**
**- సీఎం కుటుంబానికి లంచమిస్తే కార్యదర్శులను కూడా రెగ్యూలరైజ్ చేస్తారేమో..**
**- బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే జేపీఎస్‌లను రెగ్యూలరైజ్ చేస్తాం**
**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్**
**- పంచాయతీ కార్యదర్శుల సమక్షంలోనే సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ విడుదల చేసిన బండి సంజయ్**

తంగళపల్లి, ప్రభాతవార్త : ఉద్యోగులారా భయపడి ఇంట్లో కూర్చుంటే మీ సమస్యలు పరిష్కారం కావు.. రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తేనే మీ సమస్యలు పరిష్కారమవుతాయని.. ఏ లక్ష్యంతో తెలంగాణ తెచ్చుకున్నారో అది నెరవేరాలంటే రోడ్లెక్కాల్సిందే. తెలంగాణ కోసం మీరు చేసిన పోరాటాలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. ఆ పోరాట పటిమను మళ్లీ చూపండి.. మీకు అండగా మేమున్నాం. బిజెపి చేస్తున్న తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగస్వాములు కండి" అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్రంలోని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్దమైనదేనని వారికి బిజెపి పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. తక్షణమే వారిని రెగ్యూలరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రాసిన బహిరంగ లేఖను జూనియర్ కార్యదర్శుల సమక్షంలోనే మీడియాకు విడుదల చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులు డిమాండ్ సమంజసమైనదే. పోటీ పరీక్షలు పాసై అన్ని అర్హతలు సాధించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబెషనరీ పీరియడ్ పూర్తయి నాలుగేళ్లయినా రెగ్యూలరైజ్ చేయకపోవడం అన్యాయమన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరని, అందరినీ పర్మినెంట్ చేస్తామని నిండు అసెంబ్లీలో చెప్పి మాట తప్పారన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందని, కేంద్రం పంచాయతీలకు అవార్డులిస్తోందంటే కారణం పంచాయతీ కార్యదర్శులేనన్నారు. కేసీఆర్ పాలనలో సింగరేణి, విద్యుత్, ఆర్టీసీ సహా అన్ని వర్గాల ఉదో ్యగస్తులు తీవ్రమైన ఇబ్బందుల్లో రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు. పంచాయతీ కార్యదర్శులతో గొడ్డు చాకిరీ చేయించుకుని రెగ్యూలరైజ్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. పవిత్రమైన దేవాలయంగా భావించే అసెంబ్లీ సాక్షిగా రెగ్యూలరైజ్ చేస్తానన్న హామీని అమలు చేయకుండా వాళ్లతో చాకిరీ చేయించుకుని రాక్షసానందం పొందడం దుర్మార్గమన్నారు. మాకు జైలు కొత్త కాదు, కేసులు కొత్త కాదని, 317 జీవో విషయంలో ఉద్యోగస్తుల కోసం జైలుకు వెళ్లామని, నిరుద్యోగుల కోసం జైలుకు పోయామని, రైతుల కోసం లాఠీ దెబ్బలు తిన్నామన్నారు. రౌడీషీట్లు, కమ్యూనల్ షీట్లు ఓపెన్ చేసినా వెనుకాడేది లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉండేది మరో 5 నెలలేనని, రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేసి తీరుతామన్నారు. వారి న్యాయమైన డిమాండ్లన్నీ పరిష్కరిస్తామన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిపై కేసీఆర్ పట్టుదలతో ఉన్నారు

మొదటి పేజీ తురువాయి..

**- దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



**వేములవాడ, ప్రభాతవార్త :** రాజన్న ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో ఉన్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వేములవాడలోనే బస చేసిన మంత్రి బుధవారం వేకువ జామున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. మీడియాతో మంత్రి మాట్లాడుతూ 100 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గుడి చెరువు సుందరీకరణ, ట్యాంక్‌బండ్ నిర్మాణం పనులు వేగంగా నడుస్తున్నాయన్నారు. ఐదారు ఆలయాలలో తప్ప మిగతా అన్ని ఆలయాల్లో ధర్మకర్తల కమిటీలను నియమించామన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి అయిన తర్వాత అందుకు అనుగుణంగా కమిటీని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నమనేని రవేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి కౌన్సిలర్లు, శ్రీనివాసరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** కరీంనగర్ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ తానుపర్తి భాను ప్రసాద్‌రావు జన్మదిన వేడుకల్ని బుధవారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పనులను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఇలాంటి జన్మదిన వేడుకల్ని మరెన్నో జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని ...చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు సింధుజ, కొండల్ రెడ్డి, గొల్లె కావేరి భూమేష్, గోపు విజేందర్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, నాయకులు సతీష్‌బాబు, మారం కోమురయ్య, బసంపల్లి వినోద్, పోచయ్య, సుధాకర్‌రావు, కమలాకర్, సంపత్, రైతు సమన్వయ సమితి మండల ప్రెసిడెంట్ నర్సేని సుధాకర్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తురువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని జ్యోతినగర్‌లో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో ఉచిత పరీక్షల ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కార్మికులను ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. ముంబాయి సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మొత్తం 19 రకాల్లో 140 పరీక్షలను ఉచితంగా చేస్తుందన్నారు. కార్మికుల్లో ఉన్న వ్యాధిని నిర్ధారించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులువుతుందన్నారు. భవన నిర్మాణ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7 ల్యాబ్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. కరీంనగర్ ల్యాబ్‌లో కరీంనగర్ జిల్లాతో పాటు జగిత్యాల, రాజన్న సరిసిల్ల, మంచిర్యాల, సద్దిపేట, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన కార్మికులకు ఈ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే లక్ష మంది కార్మికులను గుర్తించడం జరిగిందని, ఇప్పటివరకు ఎన్ రోల్ చేసుకోని వారు త్వరగా ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. ఎన్రోల్ మెంట్ కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి కార్మికుడి పేరుతో హెల్త్ ప్రొఫైల్ రెడి చేస్తామన్నారు. ప్రతిరోజు సుమారు 3500 శాంపుల్స్‌ని సేకరించి పరీక్షల నిర్వహిస్తామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయినా వారికి అవసరమైతే అధునుతనమైన వైద్య చికిత్సను అందిస్తామని మంత్రి తెలపారు. ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ రమేష్‌బాబు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రినిటిలో ట్రైనింగ్ ఆన్ ఇంటర్వ్యూ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌పిటిఇఎల్ సహకారంతో విద్యార్థులకు ఆన్లైన్ స్టాఫ్ స్కిల్ ట్రైనింగ్ ఆన్ ఇంటర్వ్యూ రెడీనెస్ అనే అంశంపై ఆరు రోజుల ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించి, విద్యార్థులకు ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. అందులో ఉత్తీర్ణులైన వారికి బుధవారం సర్టిఫికేట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్ మాట్లాడుతూ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌పిటిఇఎల్ ఐఐటి మద్రాస్ వారిచే తమ కళాశాలలో లోకల్ చాప్టర్ నమోదు చేసుకోవడం జరిగిందిని, తద్వారా తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు దేశంలో ఉన్న వివిధ ఐఐటిలో పని చేస్తున్న ప్రొఫెసర్స్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించి, వారిలో ప్రతిభను పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 56 మంది విద్యార్థులు ఉత్తీర్నత సాధించి, సర్టిఫికేట్లు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో సిఎస్‌సి విభాగ అధిపతి స్వాతి తదితరులున్నారు.

## ఇంకుడు గుంతలు ప్రతి మహిళ సంఘ సభ్యురాలు నిర్మించుకోవాలి

**- జిల్లా సెర్ప్ అధికారి సుదం వెంకటేష్**



**జగిత్యాల,ప్రభాతవార్త :** మహిళ సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మాణాలు చేసుకునేలా అవగాహన కల్పించి జిల్లాలో మండలాన్ని ముందుంచాలని జిల్లా సెర్ప్ అధికారి సుదం వెంకటేష్ అన్నారు. బుధవారం జగిత్యాల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల వివోఏల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెర్ప్ మహిళ సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఆదర్శంగా నిలవాలని అందుకోసం సెర్ప్ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, అవసరం అయిన వారికి ప్రత్యేక రుణాలు కూడా ఇచ్చేలా చూడాలని, వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేసేలా చూడాలని, జాతీయ జీవనోపాధుల మిషన్‌కు సంబంధించి లోకోస్ యాప్‌లో ప్రతి సంఘం, ప్రతి సభ్యురాలి వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలని, న్యూ ఎంటర్‌ప్రైజేస్‌కి సంబంధించి కొత్త యూనిట్లు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని ,పియంఎఫ్‌యంఇ యూనిట్లు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. ఎపియం వి.గంగాధర్, డియంజి దేవయ్య, స్త్రీనిధి మేనేజర్ మారుతి, సిసిలు సాగర్, రవీంధర్, సంతోష్, రాజేంధర్, ఆయా గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

# నీరాకేఫ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం నాయకులు



జమ్మికుంట, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో గీతా కార్మికుల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరా గీతాకార్మికుల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరా ప్రాజెక్టు ను బుధవారం అబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్, వివిధ గౌడ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అబ్కారి శాఖ టూరిజం శాఖ అధికారులు గ్రామ గీతాకార్మిక సహకార సంఘాల అధ్యక్షులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గీతా కార్మికులు పాల్గొన్నారు. సిఎం కేసీఆర్ గీతా కార్మికుల శ్రేయస్సు ఆలోచించి నీరా ప్రాజెక్టు గత మూడు సంవత్సరాల క్రితం మంత్రి కేటిఆర్ శ్రీనివాస్ గౌడ్ తో శంఖుస్థాపన చేయించి గ్రామీణ వాతావరణం తలపించే విధంగా నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో అతి సుందరంగా 12 కోట్లతో నిర్మించి ప్రారంభించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లా మండల కేంద్రాలలో ప్రారంభించి గీతా కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపే విధంగా ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానున్నట్లు వీరస్వామి గౌడ్ తెలిపారు. త్వరలో గీత కార్మిక సంఘాలతో అబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీటింగ్ ఏర్పాటు చేసి నీరా పై అందరి సలహాతో సిఎం సహకారంతో విధి విధానాలు రూపొందించనున్నట్లు వీరస్వామి గౌడ్ తెలిపారు.

# ఆత్మహత్యాయత్నానికి యత్నించిన మహిళను కాపాడిన జమ్మికుంట పోలీసులు





జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పుప్పాల శ్రీలత (32) అనే వివాహిత మహిళ కుటుంబ కలహాలతో బుధవారం ఉదయం బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై కూర్చుండి రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై కూర్చుండి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది సారంగదరి హెడ్ కానిస్టేబుల్, హోంగార్డ్స్ జలీల్, ఆనంద్ వెంటనే స్పందించి ఆమెను కాపాడారు. అనంతరం జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం అందించిన వెంటనే స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన బ్లూకోల్డ్ సిబ్బందిని జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ అభినందించారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 97.96 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని వివిధ హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం దేవదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా భక్తుల కానుకల రూపంలో సమర్పించిన వాటిలో నగదు రూ. 97 లక్షల 96,732 ఆదాయం రాగా, మిశ్రమ బంగారం 15 గ్రాములు, వెండి రెండు కిలోల 900 గ్రాములు, 20 విదేశీ కరెన్సీలు భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మారుతున్న కాలానికనుగుణంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు దూసుకెళ్ళాలని సర్పంచ్ రెడ్డి త్రివేణి - తిరుపతి అన్నారు. మండలంలోని పోరండ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పే పాల్ ప్రాజెక్టు కంప్యూటర్ ల్యాబ్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పే పాల్ ప్రాజెక్టులో భాగంగా మన గ్రామం డిజిటల్ విలేజ్‌లో సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలో యువతికి, పెద్దలకు కంప్యూటర్ నేర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన మిని కంప్యూటర్ ల్యాబ్ ని సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానం పై శిక్షణ పొంది ఉపాధీ అవకాశాలను పొందాలని యువతను కోరారు. త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించిన డిజిటల్ విలేజ్ ప్రోడక్ట్ క్యాలెండర్ ను ప్రభుత్వం అనుమతితో విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌సి సెంటర్ నిర్వాహకులు (విఎల్ఈ) కీసర వెంకటేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంపల్లిలో పొడిసిన తొలిపొద్దు

## -- ప్రజలతో మమేకమైన మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో బుధవారం వేకువ జామున నుండి రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రధాన వీధులలో కాలినడకన పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తూ సిఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ పర్యటనను కొనసాగించారు. అదే విధంగా లబ్దిదారుల ఇళ్ళకు నేరుగా వెళ్ళి కళ్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్లయ్య యాదవ్ తల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు.

# అంధత్వ నిర్మూలనకు సిఎం కెసిఆర్ కృషి

## - 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో అంధత్వ నిర్మూలనకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని రామగుండం కార్పొరేటర్ 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ అన్నారు. 46వ డివిజన్ పరిధిలోని స్థానిక రీజనల్ ఆసుపత్రిలో కంటి వెలుగు కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న పేదల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు కళ్ల అద్దాలు, ఆపరేషన్స్‌లు కూడా చేయిస్తుందని, డివిజన్ ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్, వి.గణేష్, ఎఎన్ఎం రాధ, శ్రీమతి, విమల, ఆశా వర్కర్లు పి.రాజేశ్వరీ, ఎం.రజిత, పి.సువర్ణ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## యువకుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని కొత్త బస్టాండ్ శ్రీసంకల్ప విఘ్నేశ్వరాలయం సమీపంలోని ఓ ఇంట్లో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం వరంగల్ జిల్లా చిట్యాల మండలం గలిమెల్లి పల్లె గ్రామానికి చెందిన తుంటి మహేందర్ (30) అనే యువకుడు కోరుట్లలో మూడు నెలలుగా ఓ ప్రైవేట్ కంపెనీలో సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక తాను కిరాయి ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు. మృతుని తండ్రి ఒదెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్ల ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

# యువత గంజాయి మత్తుకు బానిస కావద్దు

## -- మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి

మల్యాల, ప్రభాత వార్త:

యువత గంజాయి మత్తుకు బానిస కావద్దని మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి పిలుపునిచ్చారు. మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో గంజాయి పై గ్రామ యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గంజాయి వల్ల జీవితాలు నాశనం అవడమే కాకుండా, ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలు నష్టపోయే ప్రమాదం ఉందని, గంజాయి విక్రయించిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి సేవించే యువకుల కదలికలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు, అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా కన్నేసి ఉంచాలని, వారి భవిష్యత్తు ను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. నిషేదిత గంజాయి పట్ల పోలీసులకు సమాచారం అందించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపితే కూడా ప్రమాదాలు గురై కుటుంబాలు వీధిన పడతాయని, హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# కాలు విరిగిన మహిళకు రక్తదానం చేసిన యువకులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కంచర్ల జానవ్వ అనే మహిళకు కాలు విరగడంతో జగిత్యాలలోని ఓ ప్రైవేటు దవాఖానాలో చేర్పించగా అక్కడ వైద్యులు అత్యవసరంగా రక్తం కావాలని తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులు బుధవారం మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులను సంప్రదించారు. దీంతో ఆయన సామాజిక కార్యకర్త బోడ సిద్ధార్థ సహాయంతో మల్యాలకు చెందిన తాటిపాముల సాయి తరుణ్, రుద్రోజీ సురేష్ లకు సమాచారం అందజేసి ఓ పాజిటివ్ రక్తంను జగిత్యాల ఆసుపత్రికి వెళ్ళి మహిళలకు అందించారని రామాంజనేయులు తెలిపారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్ సమీపంలో గల టేక్ ప్లాంటేషన్ వద్ద బుధవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ ప్రమాదంలో జగిత్యాల మంచినీళ్ళ బావి ప్రాంతానికి చెందిన మిరియాలకార్ రాము (35) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువతీ ఆకాంక్షకు తీవ్ర గాయాలైనట్లు, వెంటనే వీరిని జగిత్యాల ఆసుపత్రికి తరలించినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. కాగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువతి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోరుట్ల వార్త

# విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని శానగొండ, మడక గ్రామంలో భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపతన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడక గ్రామంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... గ్రామాలలో ప్రజలు సుబిక్షంగా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వారికి గ్రామ దేవతల అండదండలు ఉండాలని కోరారు. అనంతరం లంబాడితండాలో భూక్య సేవి కుమారుని వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఎమ్మెల్యే దాసరి, ఎంపిపి రేణుకాదేవి ప్రేమ్ చంద్రరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గుంటి సునీత శ్రీనివాస్, మ్యాడగోని భాగ్యమ్మ కొమురయ్య, ఎంపిటిసిలు జీల తిరుపతి, నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి,



సర్పంచల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, ఆకుల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గుండేటి మధు, పోతుగంటి రాజు, చిన్న స్వామి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్‌లు రంగు శంకర్, నిరంజన్ రెడ్డి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా షూటింగ్

## -- క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో బుధవారం ఓ క్రైం సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా షూటింగ్ ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. జమ్మికుంటకు చెందిన దర్శకుడు గౌతమ్ కృష్ణ, నిర్మాత సతీష్ లు అమ్మ బ్యానర్ లో నిర్మిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ముహూర్త కార్యక్రమాన్ని కొండగట్టు అంజన్న సన్నిధిలో చేపట్టగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. అంతేకాకుండా ఈ సినిమాలో ఎమ్మెల్యే తనయుడు సుంకె దీక్షిత్ కూడా నటిస్తున్నారు. ఆయన ఏసిపి క్యారెక్టర్ లో హీరోగా, హైదరాబాద్ కి చెందిన నవ్య శ్రీనివాస్ హీరోయిన్ పాత్ర పోషించనున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుటుంబ





సభ్యులతో పాటు, సినిమా యూనిట్ సభ్యులందరితో కలిసి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్, మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**-- తెలంగాణ వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సాహం....**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంకు చెందిన వారే కళాకారులు ఎక్కువగా ఉండేవారని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహంతో ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం కమెడీయన్లు, హీరో, హీరోయిన్స్ తెరపైకి వస్తున్నారని, ఇటీవల బలగం వంటి చిన్న సినిమాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం నిదర్శనం అన్నారు.

# జమ్మికుంట పట్టణంలో అనునిత్యం జాతీయ జెండా మూన్నాళ్ళ ముచ్చటేనా...???

## -- సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో అనునిత్యం జాతీయ జెండా, నిత్య జాతీయ గీతాలాపన మూడు నాళ్ళ ముచ్చటేనా అని సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కరీంనగర్ జిల్లా తర్వాత అతిపెద్ద వాణిజ్య కేంద్రం జమ్మికుంట అని, ఈ పట్టణానికి వివిధ జిల్లాల నుండి రోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. జమ్మికుంట పట్టణంలో సిఐ ప్రశాంత్ రెడ్డి విధులు నిర్వహిస్తున్న సమయంలో పట్టుదలతో నిత్య జనగణమనతో జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం జరిగిందన్నారు. జమ్మికుంట ప్రధాన కూడలీ గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం ప్రతిరోజు జాతీయ జెండా రెపరెపలు ఆడాలని లక్షలాది రూపాయలు వేచ్చించి నిర్మించారు. మున్సిపల్ కమీషనర్ చైర్మన్ పాలకవర్గంతో కలిసి హట్టహాసంగా ఆవిష్కరించారు. కానీ నేడు జాతీయ జెండా మున్నాళ్ళ ముచ్చట గానే మిగిలిపోతుంది. గత పది రోజుల నుండి జాతీయ జెండా ఏర్పాటు చేయడంలో మున్సిపల్ పాలకవర్గం కమీషనర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని అన్నారు. ఇట్లాంటి తరుణంలో లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని మున్సిపల్ పాలకవర్గం దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్ల జేబులు నింపటానికైనా అని ఆయన ప్రశ్నించారు. వెంటనే మున్సిపల్ కమీషనర్ పాలకవర్గం స్పందించి తక్షణమే జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఓదెల మల్లన్న ఆలయంలో వసతి గృహాలకు శంఖుస్థాపన

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ స్వామి ఆలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు దాతలకు తెలుపగానే ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో దాతల సహాయంతో బుధవారం వసతి గృహాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ... భక్తుల సౌకర్యం కోసం ఆలయ అభివృద్ధికి కొరకు దాతలు ముందుకు వచ్చి ఆలయాన్ని అభివృద్ధికి సహకరించాలని, సహకరించిన వారికి ఓదెల మల్లన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్పిటిసి గంట రాముల యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ ఈవో బి సదయ్య, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, చింతం వెంకటస్వామి, మహేందర్ రెడ్డి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, రమేష్, శ్రీనివాస్, ప్రధాన అర్చకులు వీరభద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలోని గౌడ సంఘం అధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు. ముత్తయ్య, ఉపసర్పంచ్ మారు శ్రీనివాస్, ఎంపీటీసీ పంచిరి విజయ్, పీఏసీఎస్ చైర్మెన్ బండి భూమయ్యగౌడ్, గౌడ సంఘ అధ్యక్షుడు మోత్కురి సత్యం గౌడ్, ఉపాధ్యక్షుడు గడ్డం రమేష్ గౌడ్, సంఘ కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు. మహిళలు, పాల్గొన్నారు.

# ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోరుట్లరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోల వద్ద ఎలాంటి సమస్యల ఉన్న తెలపాలన్నారు. వడ్లు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల నర్సరాజనర్సయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, పీఏసీఎస్ చైర్మెన్ జగన్‌మోహన్‌రావు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



తిమ్మాపూర్, ప్రభాత వార్త:

లక్ష్మీదేవిపల్లి గ్రామంలో కంటి వెలుగును ఎంపిడివో రవీందర్ రెడ్డితో కలిసి సర్పంచ్ కరివేద పద్మజ శ్యాంసుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరివేద సురేందర్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంపివో కిరణ్, గ్రామస్థులు, అధికారులు ఏఎన్ఎమ్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు విధించకుండా కొనుగోలు చేయాలి

**తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :*

అకాల వర్షాల కారణంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన,రంగు మారిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిగా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా కొనసాగుతు న్నాయని, రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రాశులుగా పోసి సుమారుగా 20 రోజులు దాటిపోతున్నప్పటికీ కొనుగోళ్లలో తీవ్ర జాప్యం చేస్తుండడంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యం పంట అకాల వర్షాల కారణంగా నీటిపాలు కావడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని, తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని తరుగు లేకుండా, ఎలాంటి ఆంక్షలు విధించకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే వర్షాలతో దెబ్బతిన్న పంటలను సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన రైతులకు ఆర్థికసాయం అందించేలా ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి



అందజేయాలని కోరారు.గత నెలలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇస్తామని ప్రకటించిన సిఎం కెసిఆర్ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. వరిధాన్యాన్ని తూకం వేసిన వెంటనే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు తక్‌పట్టి కొనుగోలు రశీదు ఇచ్చే విధంగా అధికారులు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి డిమాండ్ చేశారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు భోజన వితరణ

*వెల్గటూర్,(ప్రభాతవార్త) :*



ప్రొబిషన్ పీరియడ్‌ని పూర్తి చేసుకొని సర్వీస్‌తో కూడిన రెగ్యులైజేషన్ కోసం సమ్మె చేస్తున్న వెల్గటూర్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు విశ్రాంత కార్యాలయ సబార్డినేట్ తన్నీరు లక్ష్మీనర్సయ్య వారి సమ్మెకు మద్దతుగా బుధవారం భోజన వితరణ చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో గత ఆరు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తమ సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారు.అందులో భాగంగా విశ్రాంత కార్యాలయ సబార్డినేట్ లక్ష్మీనర్సయ్య తమ మద్దతును ఈ విధంగా ప్రకటించారు.

## తేమ శాతంతో సంబంధం లేకుండా తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

*చొప్పదండి (ప్రభాతవార్త):*



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామంలో ఐకెపి కో ఆపరేటివ్ సొసైటి కేంద్రాలను సందర్శించారు. ఈ మేరకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ వడగళ్ల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తడిసిన ధాన్యం తేమ శాతం రాలేదని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వడగళ్ల వర్షాలు కురవడంతో మరోసారి రైతుల దాన్యం తడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన దాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రైతులను ఓదార్చడము మాటలు చెప్పడం చెప్పడమేనా నష్టపరిహారం ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా ప్రకటించాలని ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. ఇప్పటికే వడగళ్ల వానలకురైతులు తీవ్రంగా నష్టపోయారని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ధాన్యాన్ని కటింగ్‌ల పేరుతో ఎక్కువగా జోకవద్దని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్‌మిల్లు యజమాన్యాలు మొలకలు వచ్చిన ధాన్యాన్ని కొనడం లేదని అక్కడక్కడే నిర్వాహకులు అంటున్నారని అన్నారు. రైస్‌మిల్లుల యాజమానులకు తడిచిన ధాన్యాన్ని కొనేవిధంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అధికారులు డిమాండ్ చేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్‌కుమార్, నాయకులు బద్రినేత, గజ్జెల ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక**

**ఘనంగా వేణుగోపాలస్వామి డోలోత్సవం వేద సదస్సు**

*జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :*



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీరాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీమదన గోపాల స్వామి పంచాహ్నిక ధ్వజారోహణ తిరుకళ్యాణం బ్రహ్మోత్సవాలు మూడవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో నిత్యహోమం,నవగ్రహహోమం,బలిహరణ,స్వామివారికి ఘనంగా డోలోత్సవం,వేద సదస్సు నిర్వహించారు.ఆలయ వేద పండితులు ప్రముఖ జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యకౌశిక ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని, ప్రశాంతమైన వాతావరణం ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా జీవనం గడిపే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లిలో నీటి కొరత

*చొప్పదండి (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని కాట్న పల్లి అనుబంధ గ్రామము మల్లన్నపల్లిలో నీటి కొరత ఉందని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చెపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం మల్లన్నపల్లి గ్రామశాఖ అధి కారులను కోరారు. ఈ మేరకు ఎంపిడిఒకు వినతి పత్రం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అందజేసి వారు మాట్లాడారు. మల్లన్నపల్లి గ్రామంలో బోర్‌లు పని చేయడం లేదని త్రాగునీటికి ఇతర సదుపాయాలకు నీటికొరత తీవ్రంగా ఏర్పడిందని అన్నారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడం లేదని సంఘం నాయకులు ఆరోపించారు. వెంటనే బోర్‌ను రిపేరు చేసినీటివసతి కల్పించాలని కోరారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

*చొప్పదండి (ప్రభాతవార్త):*



రైతు బీమా తరహాలో తెలంగాణలోని గీత కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో చొప్పదండి పట్టణంలోని గీత కార్మికులు సిఎం కెసిఆర్‌కు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రస్తుతం అందిస్తున్న ఎక్స్‌గ్రేషియా ఆలస్యం అవుతుందని కొత్తగా ప్రకటించిన బీమా విధానం వల్ల ప్రయోజనం కలుగుతుందని గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం డైరెక్టర్లు బొడిగె హన్మంతు, పొన్నం లచ్చయ్య, బుర్ర మల్లికార్జున్, నాయకులు చేపూరి రామస్వామి, బూర్గు కుమారస్వామి, బొడిగె శ్రీనివాస్, పూదరి మల్లేశం, చేపూరి నారాయణ, కులస్తులు పాల్గొన్నారు.

## పట్టణంలోని వ్యాపార సముదాయాల తనిఖీ

**- లైసెన్స్‌లు లేకుంటే జరిమానా**

**- మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్**

*చొప్పదండి (ప్రభాతవార్త):*



పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలను మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్ ఇంచార్జి సానిటరి ఇన్‌స్పెక్టర్ అంజయ్య వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో షాపులను తనికి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య దుకాణదారులు తప్పకుండా లైసెన్స్‌లను కలిగి ఉండాలని అన్నారు. లైసెన్స్ ఉన్నవారు ఈ నెల 31లోగా రినివల్ చేయించుకోవాలని లేనివారు లైసెన్స్ మున్సిపల్ శాఖ నుండి పొందాలని అన్నారు. లైసెన్స్‌లను లేని షాపులకు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. పట్టణాభివృద్ధికి అందరూ సహకరించి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు.

## నాయిబ్రాహ్మణ మండల అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాస్

*రామడుగు (ప్రభాతవార్త):*



నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా సముద్రాల నారాయణను నియమిస్తూ తెలంగాణా నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ సంఘం బలోపేతం కోసం తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జంపాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




# నిరవధికగా పంచాయితీ కార్యదర్శుల సమ్మె

### -సంఘీభావం ప్రకటించిన బిజెపి మండల శ్రేణులు

మెట్‌పల్లి రూరల్ / మల్లాపూర్ - ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యదర్శులు నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. కాగా బుధవారం మెట్‌పల్లిలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని బిజెపి మండల నాయకులు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు బిజెపి మండల నాయకులు మాట్లాడుతూ ఆరు రోజుల నుండి సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం పట్టించుకో



వకపోవడం దారుణమని, నిరుద్యోగులను, ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తూ పబ్బు గడుపుతున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురభి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బోగ గంగాధర్, ఆకుల శ్రీనివాస్, మారు జనార్ధన్‌రెడ్డి, గడ్డం శివారెడ్డి, కొట్టాల శ్రీనివాస్, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న మండల కేంద్రంలోని పంచాయితీ కార్యదర్శుల శిబిరాన్ని మల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం సభ్యులు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపి రూ.10వేలను ఆర్థిక సాయంగా ఆందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు మండల సర్పంచ్‌ల ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# సాగర్ మృతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలి

### -కెఎన్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సాగర్ అనే మాదిగ యువకుడి మృతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయడంలో పోలీసులు అలసత్వాన్ని ప్రదర్శించకుండా వాస్తవాలు వెలికితీసి నిందితులను అరెస్ట్ చేయాలని కెఎన్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల మెజిస్ట్రేట్ అయినా కథలాపూర్ ఎమ్మార్వో ఎస్సి యువకుడైన సాగర్ మృతిపై కనీస విచారణ జరపలేదని మృతిపై పొంతనలేని ప్రచారం చేస్తూ కేసు తప్పుదారి పట్టిస్తున్నారాని సాగర్ మృతికి కారణమైన ఏనుగు ఆదిరెడ్డి, జంబుర్తి ప్రవీణ్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా దోషులకు సహకరి స్తున్నారాని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి మైనింగ్ చేస్తున్న ఏనుగు ఆదిరెడ్డిపై ఎలాంటి కేసు నమోదు చేయడం లేదని మండిపడ్డారు. దళిత ప్రయోజన ప్రజా సంఘాల ఆందోళన మేరకు ఆదిరెడ్డి జెసిబిని పోలీస్ స్టేషన్‌లో పెట్టిన పోలీసులు అతనిపై కేసు మాత్రం నమోదు చేయలేదని సాగర్ మృతిపై విచారణ జరిపి అందుకు కారకులైన ఏనుగు ఆదిరెడ్డిని అరెస్ట్ చేయాలని ఇందుకు నిరసనగా ఛలో జగిత్యాల కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్, ఎస్పిలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దళిత యువకుడి మృతి పట్ల విచరణ చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్సై శ్వేత, ఎమ్మార్వో శ్రీనివాస్‌లను, సిఐలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి కేసు విచారణ కొరకు ఇంకో బాధ్యత కల్గిన ఆధికారిని నియమించాలని మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో శ్రీ షిర్డీ సాయి బాబా, గణపతి, దత్తాత్రేయ, శివలింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధ వారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా వేద పండి తులు ఉదయం ఆలయ సంస్కా రం, గర్భన్యాస, భోజ న్యాసం, రత్నన్యాసం, యంత్ర ప్రతిష్టాపన, మహాపూర్ణాహుతి, నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం భక్తులు భజన కార్యక్రమాలు చేపట్టి షిర్డీ నుండి వచ్చిన ధునిని ప్రారంభించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం జరిపారు. జగ్గాసాగర్ గ్రామము సాయిబాబా నామస్మరణతో మార్మోగింది. కోరుట్ల ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటిచైర్మెన్ మార్గం రాజగంగారాం, గ్రామ సర్పంచ్ బద్దం సుగుణ రాజేష్, ఎంపిటిసి బోగ వందన గంగాధర్, లోలం బోజయ్య, ముదం నర్సింలు, అరిగెల ముత్తన్న, నిజామాబాద్ సాయిబాబా సేవ సమితి భక్తులు గొండల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని బుద్ధ జయంతి వేడుకల పోస్టర్‌ను నవయాన్ బుద్ధి సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 5న బుద్ధ జయంతి వేడుకలు న్విహించబడుతాయని ఇట్టి వేడుకల్లో ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రవీణ్, మారుతి, రవి, నరేంధర్, సురేంధర్, మహేంధర్, ప్రమోద్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మీ మహాలక్ష్మీ మహా లింగేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ట

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామంలో భూలక్ష్మీ మా లక్ష్మీ బొడ్రాయి,శ్రీ మహాలింగేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్టాపన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఉదయం నుంచి నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం సుముహూర్తాన భూలక్ష్మీ బొడ్రాయి,శ్రీ మహాలింగేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతిష్టాపన వేడుకల్లో వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి గ్రామ దేవతలు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివార్లను వేడుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా కలిసి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడిగొప్పుల రాణిమోహన్,ఉపసర్పంచ్ పిట్టల సురేష్,మాజీ ఎంపిటిసి రాణవేన రాయమల్లు,ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరు లున్నారు.

## పెద్దాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించిన తహసీల్దార్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంను బుధవారం తహసీల్దార్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కంటి పరీక్ష కేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు నిర్వహించుకుని తగిన మందులు, అద్దాలు పొందాలన్నారు. 18సం.లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరెపు రవి, ఎంపిటిసి తెలుకంటి శంకరయ్య, పిఏసిఎస్ వైస్‌ఛైర్మెన్ చేపూరి జీవన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఆసిఫ్ బేగ్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హనుమాను దీక్షపరులకు దీక్ష

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం లోని ఆయా గ్రామా లలో మాలాధారణ వేసుకున్న హనుమాన్ దీక్షపరులకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి బుధవారము స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో బిక్షను ఏర్పాటు చేశారు. హనుమాన్ భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వాములకు బిక్షను వడ్డించారు. బిక్షను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కి హనుమాన్ భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,రైతుబంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య, సింగిల్ విండో ఛైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజకొమురయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ రామచంద్రరెడ్డి,హనుమాన్ భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ తానుపర్తి భాను ప్రసాద్‌రావు జన్మదిన వేడుకల్ని జూలపల్లి జడ్పిటిసి బొద్దుల ఆదేశాలతో ఎలిగేడు శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికులకు ఐదు లక్షల భీమా సౌకర్యం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య, బింగి రాజు,మండల ప్రధాన కార్యదర్శి రాయలవేణి శ్రీనివాస్,పిట్టల నరేష్,మండల శ్రీశైలం,నాగరాజు నక్క కార్తీక్,గుర్రాల సాగర్,అంజయ్యలు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా బహిరంగ సభను విజయవంతం చేయండి

ఎలిగేడు,ప్రభాతవార్త :

మే 07 ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే సభ పోస్టర్ను బుధవార ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీష్ యాదవ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి తెలంగాణ భరోసా సభకు హాజరవుతున్నారని బీసీ ఎస్సీ,ఎస్టీ అండ్ మైనార్టీలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు కాంపల్లి బాబు,బివిఎఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్,మండల మహిళా కన్వీనర్ భూష శారధ,బివిఎఫ్ జిల్లా కో కన్వీనర్ విష్ణు,మండల కన్వీనర్ ఇరువురాల సాగర్,రాకేష్,న్యాతరి అజయ్‌లు పాల్గొన్నారు.

# బాబోయ్ మోటర్ల దొంగలు..!

**-సుద్దాలలో మోటర్లు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు**
**-భయాందోళనకు గురవుతున్న రైతులు**
**-దొంగలను పట్టుకోని పోలీసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

నెల రోజుల క్రితం నాలుగు వ్యవసాయ బావుల మోటర్లు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు, తిరిగి రెండు రోజుల క్రితం తిరిగి రెండు మోటర్లను ఎత్తుకెళ్లడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మోటర్ల దొంగలు ఎక్కువ అవుతుండగా, వారిని పట్టుకోవడంల పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో వారి ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి. గ్రామ శివారులో వ్యవసాయ బావులు ఉండడంతో మోటర్లను ఎత్తుకెళ్లెందుకు దొంగల పని ఎలాంటి అవంతరాలు జరుగకుండా సాఫీ సాగుతున్నాయి. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మంగళవారం కచ్చకాయల దేవయ్యకు చెందిన కరెంట్ మోటర్ ఎత్తుకెళ్లారు. అదేగ్రామానికి చెందిన కుంటెల్లి ఎల్లయ్యకు చెందిన కరెంట్ మోటర్‌ను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సుమారు ఈ ఘటనలో రూ. 20 వేల వరకు విలువ ఉంటుందని రైతులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. గతంలో కూడా ఇదే గ్రామంలో నాలుగు కరెంట్ మోటర్లు ఎత్తుకెళ్లిన ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఇప్పటికైనా పోలీస్‌లు కరెంట్ మోటర్ల దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**- గీత కార్మికుల భీమా అమలుపై హర్షం వ్యక్తం చేసిన గౌడ కులస్తులు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్రంలో రైతుభీమా అమలు చేస్తున్న నేపథ్యంలో అదే తరహాలో కల్లుగీత కార్మికుల కోసం 'గీత కార్మికుల భీమా'ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, గౌడ సంఘం అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో తంగళపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ కల్లు గీస్తూ ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుని కుటుంబానికి ఐదు లక్షల భీమా నేరుగా వారి ఖాతాలో జమ అయ్యేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం గౌడ కుటుంబానికి పెద్ద భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. కల్లు గీస్తూ ప్రమాదంలో గీత కార్మికులు చనిపోతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మిక భీమాను అందిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర భూమయ్య, నల్లగొండ పర్శరాం, నల్లగొండ బుచ్చయ్య, భూమయ్య, శేఖర్, మల్లయ్య, మెరుపుల మల్లయ్య, ఆర్కుటి మహేష్, నాగుసని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేసవి క్రీడల శిక్షణా శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నేడు యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 2 ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు జిఎం ఎ.మనోహర్ తెలిపారు. ఈ శిబిరంలో ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్‌లో శిక్షణ ఇవ్వబడుతుందని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న సింగరేణి ఉద్యోగుల, ప్రభావిత గ్రామాల పిల్లలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## అజయ్ డెంటల్ ఆసుపత్రి సేవలు అభినందనీయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



పేదల కోసం అజయ్ డెంటల్ ఆసుపత్రి అందిస్తున్న సేవలు అభినందనీయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని కల్యాణ్ నగర్‌లోని అజయ్ డెంటల్ ఆసుపత్రిలో బుధవారం ఫ్రీ కన్సల్టేషన్ హెల్త్ కార్డులను ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అజయ్ డెంటల్ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టేషన్ దంతాల ఎక్రేతోపాటు మెడిసిన్‌లో 30శాతం రాయితీ కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, డాక్టర్ అజయ్, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, ఇంజపురి పులేందర్, సాగంటి శంకర్, పెంట రాజేష్, బాలరాజ్‌కుమార్, సిటీ కేబుల్ ఎండి బాలసాని స్వామి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్, కాల్వ శ్రీనివాస్ తదితరులున్నారు.

## సిపిఆర్‌పై అవగాహన అవసరం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



అత్యవసర సమయంలో గుండెపోటుకు గురైన వారిని కాపాడేందుకు ప్రతీ ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన అవసరమని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌పి, అంగన్‌వాడీలకు సిపిఆర్‌పై గర్రెపల్లి పిహెచ్‌సి వైద్యులు మధూకర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గుండెపోటుకు గురైన వారికి ప్రథమ చికిత్స అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారని అన్నారు. దాన్ని నివారించేందుకు గుండెపోటుకు గురైన వారికి శ్వాస అందించే విధానాన్ని, గుండె కృత్రిమంగా కొట్టుకునే విధంగా చేయు పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్, కౌన్సెలర్ రేవెల్లి తిరుపతి, మెనేజర్ అలీమోద్దిన్, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్‌ఎంలు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల, పరిసర ప్రభావిత ప్రాంతంలోని 8 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలకు స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 6 నుంచరి 31 వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌లో వివిధ రకాల క్రీడలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు పర్సనల్ డిపార్ట్‌మెంట్ లేక, జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులు కూడా వారి పేర్లను పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్‌ను 9849655877 ద్వారా సంప్రదించాలని సూచించారు.




## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :



తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరవదిక సమ్మె చేపట్టారు. బుధవారంతో సమ్మె ఆరవ రోజుకు చేరింది. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీసును కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానిక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమ్మెలో రుద్రంగి మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, చందుర్తి, రుద్రంగి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి జడ్పీటీసీ దంపతుల విరాళం

**- 20016 రూపాయలు గ్రామస్తులకు అందజేత**
**- జడ్పీటీసికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణంలో ప్రతిష్టించే దుర్గమ్మ విగ్రహానికి తమవంతు విరాళంగా జడ్పీటీసీ దంపతులు పూర్మాని మంజుల లింగారెడ్డిలు బుధవారం 20016 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామంలో నిర్మిస్తున్న దుర్గమ్మ విగ్రహానికి విరాళమందించడం ఆనందంగా ఉందన్నారు. దుర్గమ్మ దీవెనలతో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విరాళం అందించిన జడ్పిటిసి దంపతులకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో యువకునికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి మండలం చింతామణి తండాకు చెందిన భూక్య గణేష్ అనే యువకుడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక పద్దతిలో విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం విద్యుత్ పనుల కోసం ఉదయం ట్రాన్స్‌ఫర్మర్ ఎక్కి ఫ్యూజు వేసే పనిలో నిమగ్నం కాగా విద్యుత్ షాక్‌తో కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గణేష్ శరీరభాగం పూర్తిగా కాలిపోయింది. సిరిసిల్లలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

# ఘనంగా బీరప్ప మాహంకాళి కళ్యాణోత్సవాలు

**- హాజరైన రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ విద్యానగర్‌లో గొల్ల కురుమల కుల దైవం బీరప్ప నాగవెల్లి కళ్యాణోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన నాగవెల్లిపట్నం కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. మహంకాళి, బీరప్ప, కామరాతి, కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. మహంకాళి, బీరప్ప, కామరాతి దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు గొంగడితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ సునీల్‌రావు, బారాస నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేట్ బీర్ల బీరయ్య, కర్రే పావని, కర్రే అనిల్, తొంటి రాజేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీరప్ప ఉత్సవాలలో పొన్నం





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్‌లో నిర్వహిస్తున్న బీరప్ప పట్నాల ఉత్సవాలలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌తో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేకల నరసయ్య, రాచకొండ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన కాంగ్రెస్ నాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలకి ఒకసారి జరిగే బీరప్ప ఉత్సవాల సందర్భంగా నేడు విద్యానగర్‌లో జరుగుతున్న ఈ బీరప్ప పట్నాలు ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము హాజరు కావడం జరిగింది. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని సర్వేజనా సుఖినోభవంతు అని ఆ బీరప్ప స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని, ముఖ్యంగా కులవృత్తులు చేసుకునే గీత, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, నేత, విశ్వకర్మ, ముదిరాజ్ లాంటి వారితో పాటు రైతన్నలకు బీరప్ప ఆశీర్వచనాలు ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ బీరప్ప ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనాలి

**- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి**



**బుగ్గారం,ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయక ప్రదర్శించిన అలసత్వం మూలంగా పంట నీళ్లపాలైందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ ఎంపి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుల వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.బుధవారం బుగ్గారం మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన శెకల్ల,మద్దునూర్ గ్రామాల్లో వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్న ధాన్యం అమ్మడానికి కొనుగోలు కేంద్రాల్లో పోశాడన్నారు.ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనకపోవడం,అలసత్వం ప్రదర్శించడంతోనే రైతన్నలకు ఈ నష్టాలని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి ఎప్పుడు కొంటారో అని రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.రైతుకు ఎకరానికి పదివేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని,తడిసిన రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతుల మేలుకై అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేస్తే రైతులకు నష్టం తప్పేదని వివేక్ వెంకటస్వామి అన్నారు.ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు మేడవేణి శ్రీధర్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమల్లన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమల్లికార్జున స్వామి ఆలయానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ పాల్గొని పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌కుమార్,కౌన్సిలర్లు పేర్ల సత్యం, బద్ది సుజాతమురళి, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, సాగర్, మల్లేశం, నర్సా రెడ్డి, సురేందర్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులను కదిలిస్తే కన్నీరే

**మొదటి పేజీ తరువాయి...**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులకు ఇంత నష్టం జరుగుతుంటే రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. ఫీల్డ్‌కి రాని సీఎంను ఏం చేయాలో రైతులు ఆలోచించాలన్నారు. కేసీఆర్‌కు అహంకారము తలకెక్కిందని ఆరోపించారు. నిర్ణీత వ్యవధిలో కొనుగోలు కేంద్రాలు తెరిచినట్లయితే 30 శాతం రైతులు నష్టపోయే వాళ్లు కాదన్నారు. నష్టపోయిన రైతుల ఎకరాకు 10 వేలు ఇస్తే సరిపోదని 30 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. చేతికొచ్చిన పంట నీళ్లపాలై రైతులు అల్లాడుతున్నారని ఇకపోతే కౌలు రైతుల దుస్థితి వర్ణనాతీతమన్నారు. సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేలు 40 వేలు సాయం చేసే ఫైల్‌పై సీఎం సంతకం చేస్తాడేమో అనుకున్న అవేవి చేయకుండా రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. ప్రశ్నించే వాళ్లను వాడు వీడని సంబోధిస్తున్నారని తెలంగాణ ఉద్యమానికి ముందు కేసీఆర్ బతికేందో మాకు తెలవదాని ప్రశ్నించారు. అధికారం ఉందని అహంకారంతో వేలకోట్ల అక్రమ ఆస్తులు సంపాదించుకొని మదంతో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఇక పోయేకాలం దాపురించిందన్నారు. రైతులను ఆదుకోవాల్సిన మంత్రులు ఇతరులపై నెపం పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల జిల్లాలో 1.7 లక్షల ఎకరాల్లో పంట సాగు చేసి సగానికి పైగా రైతులు నష్టపోతే అధికారులు మాత్రం 17 వేల ఎకరాల్లోని పంట నష్టం జరిగినట్లు ఫీల్డ్ మీదకు వెళ్లకుండా లెక్కలు రాస్తున్నారని ఆరోపించారు. ఇక ఫీల్డ్‌కి వెళ్తే ఒక లెక్క వెళ్లకపోతే వాళ్లకు ఒక బాధగా ఉందని అందుకు నిదర్శనం ఒక అధికారిని సస్పెండ్ చేశారని ఇది రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయం అన్నారు. అకాల వర్షాలతో ఇటీవల కరీంనగర్ జిల్లాలో సీఎం పర్యటించి 2.8 లోల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని ఎకరాన పదివేల పరిహారానికి 288 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పి ఇంతవరకు రైతులకు పైసా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉందని లెక్కల ప్రకారం రాష్ట్రంలో 70 వేల మంది రైతులు చనిపోయారు అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వడ్ల కొనుగోలు ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. కొనుగోలు ప్రారంభిస్తే 30 శాతం రైతులు నష్టపోయేవారు కాదన్నారు. గతంలో పోలిస్తే ఈసారి రైతులు ఎకరాన పురుగు నివారణకై 30 వేల పెట్టుబడి అదనంగా ఖర్చు చేశారని తెలిపారు. ప్రభుత్వం పంపే నివేదికలు మూడు రకాలుగా ఉంటుందని పంట నష్టం అంచనా నుండి తుది వరకు తేడాలే అన్నారు. 8 ఏళ్లుగా రైతులకు ప్రభుత్వం నయాపైసా సాయం చేయలదేన్నారు. సచివాలయం ప్రారంభం పేరుతో డ్రామాలు చేస్తున్నారని పేపర్ లీకేజీ నుండి మొదలుకొని చివరకు సచివాలయం కూడా లీక్‌లేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి జిమ్మిక్కులు చేయడంలో నేర్పాలని ఆయన ఫెయిల్యూర్‌కు నిదర్శనమే హుస్సేన్ సాగర్ నీళ్లను శుద్ధిచేసి కొబ్బరినీళ్లగా మారుస్తానని ఇప్పటి వరకు ఎందుకు మార్చలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలైన రుణమాఫీ సబ్సిడీ యూరియా విత్తనాలు, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పటికీ అందలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతులకు 30 వేల సబ్సిడీ ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదన్నారు. చివరకి బ్యాంకు మెట్లు కూడా ఎక్కనీవడం లేదన్నారు. కేసీఆర్ పాలన ఏ ఒక్క రైతు లక్షాధికారి కోటీశ్వరుడు కావాలని కోరుకోవడం లేదని జరిగిన నష్టాన్ని





పూడ్చుకోవడానికి రైతులు వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. చేతికి వచ్చిన బిడ్డపోతే ఎంత బాధపడతారు. చేతికొచ్చిన పంట పోయి రైతులు అంతా బాధపడుతున్నారని అన్నారు. కేంద్రం జాతీయ విపత్తు కింద రాష్ట్రానికి 3 వేల కోట్లు మంజూరు చేస్తే అందులో రైతులకు ఎంత ఇచ్చారో చెప్పాలన్నారు. అసలా నిధులను ఏ విధంగా ఖర్చు చేశారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యం కేంద్రంపై పడి ఏడవడం సిగ్గుచేటన్నారు. కర్ణాటకలో ఎన్నికలు జరిగితే మహారాష్ట్రకు వెళ్లి ప్రచారం చేస్తున్న బావట్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆరోపించారు. ఇకనైనా పంట నష్టపోయిన ప్రాంతాల్లో సీఎం పర్యటించి క్షేత్రస్థాయి వాస్తవిక నివేదికలు తెప్పించుకొని రైతులను ఆదుకోవాలని కోరాఉరు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతి పైసా కేంద్రమే చెల్లిస్తుందని కేవలం రైతుల నుండి వడ్లు కూడా సేకరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను భరించలేక ప్రజలు విలవిల్లాడుతున్నారని రానున్న ఎన్నికల్లో వారిని సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంల మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, లగిశెట్టి శ్రీనివాస్, బాల్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, ఎంపిటిసి రాజేందర్‌రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, మురళీమోహన్‌గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రామగుండంలో మంత్రి కేటీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో ఈ నెల 8న పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటి శాఖల మంత్రి కెటిఆర్ హాజరవుతున్నారని, ఈ క్రమంలో స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి డివిజన్, ప్రతి గ్రామం, బూత్ లెవల్ నాయకులు తమ తమ పరిధిలో బహిరంగ సభపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ప్రతి ఏరియాలో ప్రచార వాహనాలను తిప్పాలని, సభకు సంబంధించిన విషయాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అందుకు సబంధించిన కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను సైతం ప్రతి ఏరియాలోని ప్రతి ఇంటికి, వ్యాపార వాణిజ్య సముదాయాలకు అందేలా చూడాలని అన్నారు. కనీసం 70వేల పైచిలుకు ప్రజలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే...:** ఈ నెల 8న గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ బహిరంగ సభకు సంబంధించిన సభా స్థలిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పీటిసి ఆముల నారాయణ, రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులున్నారు.

# అన్నదాతకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అన్నదాతకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని, రైతులు అధైర్యపడవద్దని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం జనగామ 9వ డివిజన్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల పక్షపాతని అన్నారు. రాష్ట్రంలో రైతుదే రాజ్యమని అన్నారు. ప్రతి రైతును సిఎం కెసిఆర్ ఆదుకుంటారని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నకు రాష్ట్ర సర్కారు వెన్నుదన్నుగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ జనగామ సరోజన, దాతు శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, నాయకులు దొమ్మేటి వాసు తదితరులున్నారు.

# కార్మికులపై బండి సంజయ్‌ది కపట ప్రేమ

**- తెలంగాణ ప్రభుత్వంతో బీజేపీ పాలిత రాష్ట్రాలకు అస్సలు పోలికే లేదు**
**- తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తుంది**
**- నగర మేయర్ సునీల్‌రావు**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని పగలి కళలు కనడం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ మానుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు హితవు పలికారు. బుధవారం కరీంనగర్ నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మే డే సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పారశుధ్య కార్మికుల రూ.వెయ్యి అదనంగా వేతనం పెంచుతున్నామని చేసి ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వాక్యలను సునీల్ రావు ఖండించారు. అధికారయావతో బండి సంజయ్ నోటకి ఎదోస్తే అది మాట్లాడుతూ కార్మికుల పట్ల కపట ప్రేమ వెలకపోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లబొల్లి మాటలతో పారిశుధ్య కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 2014కు ముందు గత ప్రభుత్వాల పాలనలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్య కార్మికుల వేతనాల విషయం బండి సంజయ్ తెలియకపోతే తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు పారిశుద్య విభాగంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పనిచేసే సానిటరీ ఇన్ స్పెక్టరన వేతనం రూ.11500, సానిటరీ జవాన్, డ్రైవర్ల జీతం రూ.8000, స్వీపింగ్ కార్మికుల జీతం రూ.6700, మాత్రమే అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చా మంత్రి కేటీఆర్ పురపాలక శాఖ మంత్రి అయిన తర్వాత 2023 నాటికి మొన్నటి వరకు పెంచిన వేతనాలతో కలుపుకొని సానిటరీ ఇన్స్పెక్టర్ వేతనం రూ.23750, జవాన్ జీతం రూ.20500, పబ్లిక్ హెల్త్ వర్కర్ జీతం రూ.16600 అని ప్రతీ కార్మికుడికి రెండితల వేతనం అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు. కానీ మీ బీజేపీ ప్రభుత్వాల పాలిస్తున్న రాష్ట్రాల్లో పారిశుద్య కార్మికులకు బంగళూరులో రూ.14వేలు, గుజరాత్‌లో రూ.9445, మహారాష్ట్రలో రూ.12వేలు, ఉత్తరప్రదేశ్‌లోఓ రూ.10700 అని, తెలంగాణ రాష్ట్రంలో పారిశుద్య కార్మికులకు ఇస్తున జీతాలకు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కార్మికులకు ఇస్తున్న జీతాలకు ఏమైనా పొంతన ఉందా బండి సంజయ్ తెలుసుకోవాలన్నారు. బీజేపీ ప్రభుత్వాలు పాలిసుతన్న రాష్ట్రాల్లో ఎక్కడ కార్మికుల రక్షణ చర్యలు ఉన్నయో, ఎక్కడ వేతనాలు ఎక్కువున్నయో బండి సంజయ్ తెలపలన్నారు. ఇవన్నీ మరిచి నోటికొచ్చిన విధంగా అధికారంలోకి వస్తే రూ.2వేలు పెంచుతాం అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజల జీవణ ప్రమాణాలు పెరిగాయన్నారు. ఇప్పటికైన బండి సంజయ్ తప్పుడు మాటలు, తెలిసి తెలియని మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న కు ప్రత్యేక పూజలు చేసిన

# సీనియర్ సివిల్ జడ్జి అర్జున్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ స్వామి దేవాలయానికి వచ్చిన పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జీ అండ్ అసిస్టెంట్ సెషన్ జడ్జీ ఎం. అర్జున్ కు ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ధర్మకర్తలు, అధికారులు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జడ్జీ శ్రీ మల్లిఖార్జున స్వామి ని దర్శించుకుని స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో సదయ్య, ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య జడ్జీని సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ కె. సతీష్, చింతం వెంకట స్వామి, పరపాటి మహేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ అధికారులు భాస్కర్, రాజన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట కూలీల నిరసన



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** పట్టణాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అసంఘటిత కూలీ ఉన్బిడ్డల సంఘం కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్,పట్టణ పరిధిలో ఉపాధిహామీ పథకం రద్దు చేసారని,ఇది వరకు మున్సిపాలిటీ పరిధి గ్రామాలలో ఉన్న అనేక మంది ఉపాధి హామీ పథకంపై ఆధారపడి తమ తమ కుటుంబాలను పోషించుకొనేవారని అన్నారు.వ్యవసాయంలో రైతులు,రైతు కూలీలు నెల రోజుల పాటు పనులు చేస్తూ సంవత్సరం గ్రాసం ఏర్పాటు చేసుకునేవారని,అలాంటి వ్యవసాయంలో యంత్రాలు రావడంతో కార్మికులకు పనులు లేకుండా పోయాయన్నారు.దీనితో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని,తమ గ్రామాలు మున్సిపాలిటీలలో కలిపిన నాటి నుండి ప్రభుత్వానికి కట్టె పన్నులు పెరిగిపోయాయని,ఉపాధి పనులు లేక ఇతర ప్రత్యాన్మయ పనులు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని 5 రాష్ట్రాలు కేరళ,మధ్యప్రదేశ్,హిమాచల్‌ప్రదేశ్,ఒరిస్సా,జార్ఖండ్ రాష్ట్రాలలో అమలు అవుతున్న మాదిరిగా మన రాష్ట్రాంలోని మున్సిపాలిటీ,పట్టణాలలో ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఈనెల 5న జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

**- ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి ఆహ్వానించిన వైనం - ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 5వ తేదీన హుస్నాబాద్‌కు రానున్నారని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వీరు మాట్లాడుతూ హుస్నాబాద్‌లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు చిగురుమామిడి మండలం నుండి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ఇంటింటికి వెళ్ళి మహిళలకు బొట్టు పెట్టి కేటీఆర్ బహిరంగ సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి,, గ్రామశాఖ అధ్యక్షుడు ఆకవరంమఠం శివప్రసాద్, నాయకులు బెజ్జంకి రాంబాబు, ముక్కెర సదానందం, పొగాకుల శ్రీకాంత్, సర్వర్ పాషా, తాళ్ళపెల్లి అరవింద్, తంబాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాలీబాల్, బెస్ బాల్ క్రీడా శిక్షణ ప్రారంభం

**ఎండపల్లి,ప్రభాతవార్త :** ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జగిత్యాల జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం బుధవారం రోజున ప్రారంభించడం జరిగిందని,పిఈటి మహేష్,సీనియర్ క్రీడాకారుడు సాయికుమార్ తెలిపారు.ఇట్టి క్రీడా శిక్షణ శిబిరం తేది 2023 మే 01 నుండి 31 ఉదయం 6.00 గంటల నుండి 9.00 గంటల వరకు తిరిగి సాయంత్రం 5.00 గంటల నుండి 7.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ పొన్నం స్వరూప-తిరుపతి,ఉప సర్పంచ్ శ్రీను,ఎంపిటిసి గొల్లపల్లి శ్రీజ-మల్లేషం,గ్రామ శాఖ అధ్యక్షులు వనం రమణయ్య,యాదవ సంఘం అధ్యక్షుడు బాన చిన్నయ్య,ఒజ్జల మహేష్,సీనియర్ క్రీడాకారులు మౌనిక, సన,రాహుల్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# బహుజనులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

బహుజన వర్గాల వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి కావలసిన అసవరాలను ఎప్పటికప్పుడు తీరుస్తూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి అండగా నిలుస్తున్నాడని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట లో యాదవసంఘం భవన నిర్మాణానికి రూ.10లక్షలు సిడిపి నిదుల ద్వార మంజూరుచేయించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చిత్రపటానికి డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్‌తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలో యాదవ సంఘం కమ్యూనీటి హాల్‌కు రూ.10లక్షలు, లక్ష్మిదేవర కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలు, మసీదువాడ, గౌడ్స్‌వాడకు రెండు హైమాస్ లైట్లు, ముత్యాలమ్మ వాడలోని కోర్టు వద్ద ఓపెన్ జిమ్‌కు రూ.4లక్షలు మంజూరు చేశాడని ఆయన తెలిపారు. అన్నివర్గాల అవసరాలను గురి ్తంచి వాటిని వారికి అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా కృషిచేస్తున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కా ంగ్రెస్ నాయకులు పోలు శివ, పర్శవేన మోహన్‌యాదవ్, భండారి ప్రసాద్, గోటికార్ కిషన్, గంట బాలయ్య, గుండా రాజు, తాత కొమురయ్య, పులి రాజయ్య, మబ్బు తిరుపతి, తాత అంకుసు, రవి, శ్రీధర్, మదునయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది



మంథని రూరల్ - ప్రభాతవార్త

ఆకాల వర్షంతో ధాన్యం తడిసిపోవటంతో రైతులు అధైర్య పడవద్దని తడిసిన ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని లక్కేపూర్ గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాటా ్లడుతూ ఆకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని దీనితో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని భావించిన ప్రభుత్వం తడిసిన దాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించిన విషయాన్ని వారు రైతులకు వివరించారు. ధాన్యం విషయంల రైతులు అధైర్య యపడవద్దని ఆయన అన్నారు ఆయన వెంట గ్రామ సర్పంచ్ మిట్ట సత్యనారాయణ, సింగిల్‌విండో డైరక్టర్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలి

### - కాంగ్రెస్ నాయకుడు శ్రీనుబాబు డిమాండ్



రామగిరి - ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా తమన్యాయమైన డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న జెపిఎస్‌కు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జెపిఎస్ సర్వీసును వెంటనే క్రమబద్ధీకరించాలని అదేవిదంగా ఓపిఎస్‌లను జెపిఎస్‌ల కన్వర్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జెపిఎస్, ఓపిఎస్‌లకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య, చొప్పరి సదానందంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం టౌన్ 11 కెవి లైన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ అడిషనల్ ఎఇ అజ్మీర హనుమ దాస్ తెలిపారు. మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆర్యవైశ్యులతో తనకు ఎనలేని అనుబంధం ఉందని, ఎల్లప్పుడూ అండగా ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షునిగా మంచాల వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మర్యాదపూర్వకంగా ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఆర్యవైశ్యులతో సత్సంబంధాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో సైతం ఆర్యవైశ్య సంబంధం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. గత రెండు పర్యాయాలు తనకు ఆర్యవైశ్య సంఘం అండగా ఉందని, రాబోయే కాలంలో కూడా తనను కుటుంబ సభ్యునిగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు నార్ల నాగభూషణం, అల్లంకి రామన్న, నాల్ల దక్షిణామూర్తి, కోలేటి రమేష్, తొడుపునూరి వెంకటేశం, కన్నా రవీందర్, వంగల వెంకట్ నారాయణ, ఇమ్మిడి రాజన్న, మాదూరి వినోద్ కుమార్, రమేష్, పైడా రవి, పెద్ది వెంకటేష్, ఎల్లంకి రాజేందర్, వెలిచాల నవీన్ తదితరులున్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో భూ లక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, సర్పంచ్ గంట లావణ్య రమేష్, యూత్ మండల అధ్యక్షుడు కొయ్యడ విక్రం, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న బాబు, నాయకులు గంట శ్రీనివాస్, దువ్వాసి సతీష్, కలవేన నర్సయ్య, సంతోష్, శ్రీనివాస్, రాజు, చాంద్ పాషా, దగడ్ వెంకటేష్, రవితేజ తదితరులున్నారు.

## జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డిని సన్మానించిన బోయినిపేట వాసులు



మంథని - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ చైర్మన్‌గా నియమితులైన ముస్కుల సురేందర్‌రెడ్డిని బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామానికి చెందిన పలువురు సన్మానించారు. స్థానికల బలవీరహానుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సురేందర్‌రెడ్డిని వారు సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని పైన అదేవిదంగా మంథని డివిజన్‌లోని రైతులకు అండగా ఉండేవిదంగా కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు పోలు శివ, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి తోకల మల్లేశ్, బిసిసెల్ డివిజన్ ఇంఛార్జీ గోటికార్ కిషన్, పట్టణ అధ్యక్షుడు భండారి ప్రసాద్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

మంథని - ప్రభాతవార్త

గీతాకార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గౌడసంఘం డివిజన్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్లుగీతా వృత్తిదారులకు భరోసా కల్పిస్తూ గీతాకార్మికులకు బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో గీతాకార్మికులు చెట్టుపైన నుండి పడ్డ గాయపడ్డ వారికి ఎక్స్‌గ్రేషియా ఆలస్యంగా వచే ్చదని ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో రైతు బీమా తరహాలో ఎక్ ్స గ్రేషియా లభిస్తుందన్నారు. కల్లుగీతాకార్మికులను ప్రోత్సహించేవిధంగా నీరా కేఫ్‌లను ఏర్పాటుచేయటం ఎంతో అభినందనీయమన్నారు. గీతాకార్మికుల పక్షాన వారి బతుకులు బాగుపడేవిధంగా కృషిచేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటీ మంత్రి కెటిఆర్, ఎక్సైజ్‌మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లకు మంథని గౌడ సంఘం అద్యక్షుడు మాచిడి మోహన్‌గౌడ్, రేణుకాఎల్లమ్మ దేవాలయం చైర్మన్ మాచిడి సత్యనారాయణగౌడ్,ఆరెల్లి కొమురయ్యగౌడ్ కృతజ ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. మండలంలోని పాలితం గ్రామంలో అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆయన కలిసి నష్టపోయిన పంటను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల మేర పంట నష్టం జరిగిందని, సరైన సమయంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగి కొనుగోలు చేయకపోవడంతోనే రైతులకు ఈ పరిస్థితి దాపురం అయ్యిందని అన్నారు. వెంటనే పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సమ్మయ్య, సాగర్, శ్రీనివాస్, భూమయ్య, నాయకులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, ఆది క్రిష్ణ, కుమ్మరి సదయ్య, శివాజీ తదితరులున్నారు.

# మిల్లర్ల చేతిలో కీలు బొమ్మగా మారిన ప్రభుత్వం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మిల్లర్ల చేతిలో ప్రభుత్వం కీలు బొమ్మగా మారిందని, అందుకే ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లదే ఇష్టారాజ్యం నడుస్తుందని రామగుండం మాజీ శాసన సభ్యులు, బిజెపి నాయకులు సోమారపు సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన తన పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగానే పాలకుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మిల్లర్ల ఆగడాల వల్ల తమకు నష్టం జరుగుతుందని ఆయన దృష్టికి తీసుకుపోయారు. క్వింటాల్‌కు 6, 7 కిలోల చొప్పున మిల్లర్లు కోత పెడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి లేదని వారు సోమారపు సత్యనారాయణ దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్ల చేతిలో ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, ఒకప్పుడు రైతులకు న్యాయం జరిగిందని, కానీ నేడు మిల్లర్లు ముఖ్యమంత్రితో నేరుగా సంబంధాలను కొనసాగిస్తున్నారని, అందుకే మిల్లర్లను ప్రశ్నించడానికి ఎవరికి ధైర్యం చాలడం లేదని ఆయన అన్నారు. కష్టపడ్డ రైతులకు న్యాయం జరగాలని, కానీ, మిల్లర్ల దయాదక్షిణ్యాల మీద ఆధార పడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ధాన్యం వారం రోజుల్లో కల్లాలకు వస్తుందని తెలిసినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు అందుకు తగ్గట్లుగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ఆయన ప్రశ్నించారు. పక్కా ప్రణాళికతో కల్లాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసినట్లయితే నేడు రైతులు ఈ మేరకు నష్టపోయే వారు కాదని సోమారపు సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు అయ్యే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలని సోమారపు సత్యనారాయణను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలకుర్తి మండల బిజెపి అధ్యక్షులు పత్తి సంజీవ్, కిసాన్ మోర్చ నాయకులు మాదాసు రాజేశంతోపాటు పలువురు బిజెపి నాయకులు హాజరయ్యారు.

# ఐకెపి సెంటర్లను సందర్శించిన మాజీ ఎంపీ వివేక్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, రామునిపల్లి గ్రామాలలోని ఐకెపి సెంటర్లలో ఇటీవల అకాల వర్షాల కారణంగా తడిసి మొలకెత్తిన వరి ధాన్యాన్ని మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించి, రైతు బాధలు అడిఇ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రాష్ట్రంలో సల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకపోవడం వల్లనే రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సరైన సమయంలో పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయల పరిహారం చెల్లించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం చేయకుండా, ప్రభుత్వం వెంటనే మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మీస అర్జున్ రావు, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, కొమ్మిడి వెంకట్ రాంరెడ్డి, ఆదికేశవ రావు, సాదరి మహేందర్, గాండ్ల శంకర్, దామోదర్ రెడ్డి, ముద్దసాని రాములు, నర్సింగోజు రమేష్, ఆశాడపు రమేష్, వీరయ్య, ఆకుల లక్ష్మణ్, ఇగురం రామస్వామి, సమ్మిరెడ్డి, అప్పని సురేష్, కుమార్ తదితరులున్నారు

# కేశోరాం సిమెంట్ ఉత్పాదకతలో మరో మైలు రాయి

## - సూపర్ ప్లాస్ట్ పేరుతో మార్కెట్‌లోకి కొత్త బ్రాండ్

పాలకుర్తి, ప్రభాతవార్త.



బిర్లా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు చెందిన కేశోరాం సిమెంట్‌కు మార్కెట్‌లో తనదైన గుర్తింపు ఉంది. నాణ్యతలో తనదైన ట్రేడ్ మార్క్ ఉన్న కేశోరాం సిమెంట్ తాజాగా సూపర్ ప్లాస్ట్ పేరుతో మార్కెట్‌లోకి కొత్త బ్రాండ్‌ను విడుదల చేసింది. ఇందుకు సంబంధించి బసంతనగర్ ప్లాంట్‌లో సూపర్ ప్లాస్ట్‌ను బుధవారం లాంఛనంగా మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టారు. యాజమాన్యం ఉన్నతాధికారులు బసంతనగర్ సిమెంట్ ప్లాంట్‌లో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి లాంఛనంగా సూపర్ ప్లాస్ట్‌ను డీలర్లకు అందజేసింది. కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్‌కుమార్ దదీచ్, సిఎంఓ (చీఫ్ మ్యానిఫ్యాక్చరింగ్ ఆఫీసర్) యు.వెంకటపతి రాజ్, నేషనల్ సేల్స్ హెడ్ ముదస్తర్ షేక్ తదితర ఉన్నత అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి సూపర్ ప్లాస్ట్‌ను మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ కుమార్ దదీచ్ మాట్లాడుతూ నిర్మాణ అవసరాలకు అనుగుణంగా కొత్త సాంకేతికత, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్తమ నాణ్యత ప్రమాణాలతో సూపర్ ప్లాస్ట్‌ను తీసుకు రావడం జరిగిందని అన్నారు. నిర్మాణ రంగంలో కొత్త నాణ్యత ప్రమాణాలకు సూపర్ ప్లాస్ట్ నాంది పలుకుతుందని, అత్యుత్తమ ఫలితాలను అందిస్తుందని అభయ్‌కుమార్ దదీచ్ వివరించారు. ఇప్పటికే కేశోరాం సిమెంట్ మార్కెట్‌లో తనదైన శైలితో దూసుకుపోతుందని, దానికి తగ్గట్లుగానే సూపర్ ప్లాస్ట్‌ను కూడా నిర్మాణ రంగానికి అనుకూలంగా ఉండేందుకు ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు. ఇదే సమావేశంలో సిఎంఓ యు.వెంకటపతి రాజు మాట్లాడుతూ ప్లాస్టర్, ఇతర ఇటుక కట్టుడు అవసరాలకు అనుగుణంగా సూపర్ ప్లాస్ట్‌ను రూపొందించడం జరిగిందని వెంకట పతి రాజ్ అభిప్రాయ పడ్డారు. ఈ సూపర్ ప్లాస్ట్ అన్ని రకాల నిర్మాణ రంగాలకు అనుగుణంగా తీసుకు రావడం జరిగిందని అన్నారు. నేషనల్ హెడ్ ముదస్తర్ షేక్ కూడా సూపర్ ప్లాస్ట్ అందరి అవసరాలను తీరుస్తుందని, నిర్మాణ రంగంలో ఇదో కొత్త ఒరవడిని తీసుకు వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశోరాం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ఓ శివరాం, తెలంగాణ హెడ్ నాగరాజుతోపాటు సేల్స్, మార్కెటింగ్ అధికారులు, కేశోరాం సిమెంట్స్‌కు చెందిన అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కారి ్మకులు పాల్గొన్నారు. కాగా మొట్టమొదటి ఉత్పాదన అయినటువంటి సూపర్ ప్లాస్ట్‌ను కరీంనగర్‌తోపాటు ఇతర తెలంగాణ డీలర్లకు అందజేయడం జరిగింది.

## భోగంపాడులో కంటివెలుగు శిబిరం ప్రారంభం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం భోగంపాడు గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జిల్లేల తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 125 మందికి పరీక్షలు నిర్వహించి 31 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి ఎగ్గటి సంజీవరెడ్డి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ శ్యామల,



ఆప్టోమెస్టిక్ రాజు, డీఈవో రవికిరణ్, పంచాయితి అంకూస్, ఏఎన్ఎమ్‌లు రజిత, ఉమాదేవి, ఆశాలు గిరిజ, సృజన, మమత, అంగన్‌వాడీ టీచర్ పరమేశ్వరి, కారోబార్ రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడిన 7గురిపై పీడీయాక్టు

మంథని - ప్రభాతవార్త



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు పాల ్పడుతూ వాటిని ధ్వంసం చేసి కాపర్ కాయిల్ ్స దొంగతనాలకు పాల్పడుతూ అరెస్టు అయిన 7గురు నిందితులపైన పీడీయాక్టును అమలు చేస్తూ రామగుండం సీపీ రెమారాజేశ్వరి ఉత్తర్వులు జారీచేయగా వాటిని బుధవారం మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ నిందితులకు అందించారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాలో అనేక చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని కాపర్ కాయిల్స్ దొంగతనాలకు పాల్పడుతూ మంథని పోలీసులకు చిక్కిన 7గురు దొంగలు మద్దిపల్లి సాయితేజ, దోనిపల్లి సురేశ్, మీనుగు మల్లేశ్, రేగుంట వర్దన్, చిన్నకుర్తి రాజేశ్, పులి భరద్వాజ్, మినుగు బానేష్‌లపైన సీపీ పీడీ యాక్టు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిపైన మంథని పోలీసుస్టేషన్‌లో 9 కేసులు ఉండగా చెన్నూర్‌లో 6,జైపూర్‌లో 6, బీమారంలో 2,, కొయ్యూర్‌లో 1, కోటపల్లిలో 1,నస్పూర్‌లో 1,దండేపల్లిలో 2, కాటారంలో 1, కాళేశ్వరంలో 1, గోదావరిఖని టూటౌన్‌లో1,, అంతర్గాంలో 2, రామగిరిలో 2, ఎన్టీపీసీలో 1, కమాన్‌పూర్‌లో 1, మొత్తం 41కేసులు వీరిపైన ఉనా ్నయి. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారిపైన చర్యలు తీసుకోవటంతో పాటు వారిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయటం జరుగుతుందని సీపీ రెమా రాజేశ్వరి తెలిపారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం

రామగిరి - ప్రభాతవార్త



పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు,ఎంపిటిసి ధర్మల రాజసంపత్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామానికి చెందిన కెక్కర్ల రాములుకు మంజూరైన రూ.24వేల చెక్కును వారు అందించారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు ద్వారా ఈ చెక్కు మంజైరైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అద్యక్షుడు ప్రశాంత్, ప్రధానకార్యదర్శి నందవేన కుమార్, కృష్ణ, జక్కుల ఆశాలు, బోగె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

రామగిరి - ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్ిన కంటివెలుగు కార్య క్రమాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి కోరారు. బుధవారం గ్రామపంచాయతీ ఆ వరణలో కంటివెలుగు కార్య క్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 4నుండి 29వ తేదీవరకు గ్రామంలో కంటివెలుగుపరీక్షలు నిర్వహించబడుతాయని వీటిని 18సంవత ్సరాలు పైబడిన వారందరు కంటి పరీక్షలు చేయించుకుని కంటి అద్దాలను తీసుకోవాలని కోరారు. ఈ కంటివెలుగు పరీక్షలకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డుతో పాటు ఫోన్‌నంబర్ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే విక్రయించాలి

**– కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనుబాబు**

**ముత్తారం, ప్రభాతవార్త.**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన కల్లాలకు చేర్చిన ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయ్యిందని, తడిసిన ధాన్యాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం మద్ధతు ధరకే విక్రయించాలని కాంగ్రెస్ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు అన్నారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనామేషాలు లెక్కిస్తుందని అన్నారు. కాంగ్రెస్ హాయాంలో రైతుల పంటను గిట్టుబాటు ధరకు తీసుకొని రైతుల కళ్లల్లో ఆనందం నింపిందని, కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలు రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నాయని అన్నారు. వెంటనే తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి



సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, రామగిరి మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ కుమార్ గౌడ్, బక్కతట్లకుమార్, వాజీద్ పాషా, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## గర్శకుర్తిని మండల కేంద్రంగా ప్రకటించాలి

**గంగాధర ప్రభాతవార్త:**

గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితిఆద్వర్యంలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు నల్ల గుడ్డలతో కళ్లకి గంతలు కట్టుకుని బుధవారం రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న క్రమంలో మండల బిజేపి పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజేపి చొప్పదండి అసెంబ్లి పేరుక శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చిన సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి కాలయాపన చేయడమే తప్ప అన్ని సౌకర్యాలున్న గర్శకుర్తి మండల కేంద్రంగా చేసిన దాఖలాలు లేవని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం జరిగి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌పార్టీ మండల కేంద్రము ఏర్పాటు హామీ ఇచ్చినటువంటి హామీని నిలుబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి అద్యక్షులు కోల అశోక్, సుద్దాల రవీందర్ రెడ్డి, బిజేపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కవ్వంపల్లి నరేందర్, ఎస్‌సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రెండ్ల శ్రీనివాస్, మండలబిజేపి ప్రధాన కార్యదర్శి తాళ్ల రాజశేఖర్, ఎస్‌సి మోర్చా బిజేపి మండల అద్యక్షులు బండ అనిల్, బిజేపి నాయకులు, గర్శకుర్తి మండల సాధన సమితి సభ్యులు పొత్తూరి సురేష్, శ్రీరామ్, శ్రావణ్, అలువాల శ్రీనివాస్, అలువాల రాజేశం, గడ్డం నారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## బారీ వడ్డీతో మహిళలకు కొత్త స్కీమ్



**రామడుగు ప్రభాతవార్త:**

భారీ వడ్డీతో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పేరిట కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టిందని ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉందని, దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రామడుగు సబ్ పోస్టాఫీస్‌లో బ్రాంచ్ పోస్టుమాస్టర్‌లకు ఈ కొత్త స్కీమ్‌పై అవగాహాన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం భారత ప్రభుత్వం ఈ స్కీమ్ అమలులోకి తీసుకువచ్చిందని, మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు వారి కోసం ఒపేన్ చేసుకోవచ్చని వారి సంరక్షణలో ఉన్న మైనర్ బాలికలకు కూడా ఓపెన్ చేసుకోవచ్చని తెలిపారు. 1000 రూపాయాల నుండి మొదలుకొని రెండు లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని, ఈ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ వస్తుందని వివరించారు. పూర్తి వివరాల కోసం మీ దగ్గరలోని పోస్టాఫీస్‌లలో సంప్రదించాలని పోస్టల్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ కోరారు. ఈ సమావేశంలో రామడుగు, గంగాధర, కొత్తపల్లి, ఎస్పీఎంలు రహమత్, ప్రవీణ్‌కుమార్, మహేష్, మెయిల్, ఓవర్ సీర్స్ దాది మల్లేశం, శేఖర్, బ్రాంచి పోస్టుమాస్టర్లు అసిస్టెంట్ బ్రాంచి పోస్టు మాస్టర్లు తదితరులు పాల్గోన్నారు.

## రైతులను ముంచుతున్న మిల్లర్లు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మిల్లర్లు రైతులను నట్టేటా ముంచుతున్నారని కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మిల్లర్ల చేతి వాటం వల్ల రైతులు ఆర్థికంగా మరింత దిగజారుతున్నారని అన్నారు. క్వింటాల్‌కు పది కిలోల చొప్పన కోత విధించడం ఇది మొదటిసారని ఆయన అన్నారు. ప్రతీ రైతు నుంచి మిల్లర్లకు సుమారు 30వేల రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని ఆయన ఆరోపించారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించిన రైతులు మిల్లర్ల దయాదక్షాణ్యాల మీద ఆధారపడటం శోచనీయమని అన్నారు. ఈ విషయంలో పాలకులు కలగజేసుకొని మిల్లర్ల నుంచి రైతులను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని గాంధీ డిగ్రీ కాలేజీలో దళిత రత్న అవార్డులు గ్రహితలు కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, మైస రాజేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి సన్మానించి, అవార్డు అందుకోవడం పట్ల అభినందించారు. ఇంగ్లీష్ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈవో టీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో రాజేంద్ర కుమార్, మల్క రామస్వామి, కన్నం తిరుపతి, పరికిపండ్ల రాము, కీర్తి నాగరాజు, అనిల్ పటేల్, దశరథం, అయిత శివకుమార్, జాగిరి శ్రీకాంత్, తువ్వ శ్రీకాంత్, హారీష్, ప్రమోద్, బన్నీ, సిద్ధు తదితరులున్నారు.

## శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావుకు కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావును కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కలిసి పూలబొకే అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఇలాంటి మరెనో్న జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన అవసరం

**– పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సి న చర్యలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పెద్దపల్లి అగ్ని మాపక స్టేషన్ పరిధిలో బుధవారం పెద్దపల్లిలోని శాంతినగర్‌లో గల లక్ష్మి శ్రీనివాస్ డయాగో న్నస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు, ప్రమాదాల నేపథ్యంలో తీసుకోవాల్సి న చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది ఎండి.సిరాజోద్దీన్, జి.శ్రీనివాస్, బి.శ్రవణ్ కుమార్, పి.నరేందర్ తదితరులున్నారు.

## విజయవంతమైన చార్ ధామ్ యాత్ర

**- ఎంపిటిసి మ్యాకల గణేష్**

**చందుర్తి, ప్రభాతవార్త :**

హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలనే అత్యంత ముఖ్యమైన తీర్థయాత్రలలో చార్ ధామ్ యాత్ర ఒకటి. ముఖ్యమైనది కాదు అత్యంత సాహసోపేతమైనది కూడా. ఉత్తరాఖాండ్ రాష్ట్రంలో ఉన్న నాలుగు పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ సాగే పవిత్ర యాత్ర ఇది.. యమునోత్రి. గంగోత్రి. కేదార్‌నాథ్, బద్రీనాథ్ అనే నాలుగు క్షేత్రాలకు చేసే యాత్రను చార్ ధామ్ యాత్ర అంటారు. ఈ యాత్రను చందుర్తి మండల నాయకులు విజయవంతంగా పూర్తి చేశారు. జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, జోగాపూర్ వార్డు సభ్యులు నాగం గణేష్, బిజెపి నాయకులు గణేష్, పోతుగంటి సురేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా కురుమ సంఘం నాయకులు, ముద్దాల పర్శరాములు, ముద్దాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇందూరి మధు, శశి, నరేష్, శ్రీనివాస్‌ల బృందం ఏప్రిల్ 24న తమ యాత్రను ప్రారంభించి మే 3న బుధవారం ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. ఈ యాత్రను పూర్తిచేసుకోవడం పూర్వజన్మ సుకృతం అని బృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మూడపల్లి అనుబంధ గ్రామం (గోస్కులపల్లి) గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ బుధవారం సింగిల్విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడపల్లి గ్రామ సెస్ ప్రతినిధి నేతికుంట అనిల్ రైతులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి స్థానిక సర్పంచ్ అంజిబాబుకు సమాచారం ఇవ్వలేదని తెలిసింది. అన్ని గ్రామాల్లో సింగిల్విండో చైర్మన్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా మూడపల్లి గ్రామానికి మాత్రం రాకపోవడంతో విభేదాలు పొడచూపాయి. ఈ సంఘటనపై జిల్లా సహకారశాఖ అధికారులు దృష్టిసారించి ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ధాన్యానికి భరోసా బతుకమ్మ చీరలే..

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మండలంలోని రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేక ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి వర్షం నుండి ధాన్యాన్ని కాపాడుకోవడానికి కిరాయి పరదాలు, బతుకమ్మ చీరలే దిక్కయ్యాయి. చాలా గ్రామాల్లో రైతులు ధాన్యం ఆరబోసుకోవడానికి బతుకమ్మ చీరలనే వాడుతుండటం గమనార్హం. బతుకుపై భరోసానిచ్చే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డ కానుకగా ప్రభుత్వం ఇచ్చిన చీరలే ధాన్యాన్ని కాపాడుకోవడానికి భరోసా అయ్యే పరిస్థితులు రావడం దారుణమని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

# రైతులకు అన్ని వేళలా ప్రభుత్వం అండ

## - నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అన్నివేళలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. బుధవారం గంభీరావు పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ 10 వేల ఆర్థికసాయం అందిస్తున్నారని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అదనంగా రైతులకు మరో 10 వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కల్లబొల్లి కబుర్లు చెప్పకుండా రైతులకు సాయం అందించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, కొత్తపల్లి సింగిల్విండో అధ్యక్షులు భూపతి సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు అహ్మద్, సీనియర్ నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, హనుమంతరెడ్డి, మహబూబ్ ఆలీ, రాజు, శేఖర్‌గౌడ్, లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## - కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనుబాబు



**ముత్తారం, ప్రభాతవార్త.** పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని కాంగ్రెస్ యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మండలంలోని పోతారం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కోటగిరి శ్రీశైలం, కేశనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర క్రిష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కాంగ్రెస్ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ సర్కారుల పాలనలో ప్రజలు బతికే పరిస్థితులు లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అరిగోస పెడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన సాధ్యమని అన్నారు. రానున్నది కాంగ్రెస్ కాలమేనని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, రామగిరి మండల అధ్యక్షులు తోట చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ కుమార్ గౌడ్, బక్కతట్లకుమార్, వాజీద్ పాషా, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఈ నెల 6న తెలంగాణ లేబర్ పార్టీ మహాధర్నా

## - పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఈ నెల 6న హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ తెలిపారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రి చేయాలని ప్రధాన డిమాండ్‌తోపాటు తదితర డిమాండ్లతో శనివారం ఉదయం 10గంటలకు ఈ మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాధర్నాకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. రామగుండం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అల్తెపు తిరుపతి, గాజుల రమేష్, జక్కం కవిత, మంద మొగిలి కుమార్, జి.అఖిల్ వర్మ, నూనె కనకలక్ష్మి తదితరులున్నారు.

# ఎమ్మెల్సీగా గోనేసోలోమోన్ క్రిస్టియన్‌ను ప్రకటించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్ అసోసియేషన్ టియుసిపిఎ కార్యదర్శి గోనే సోలోమోన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పెద్దపల్లి కల్వరీ ప్రత్యక్షత చర్చిలో పాస్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. క్రైస్తవుల అలభివృద్ధి కోసం కొంత కాలంగా ఎనలేని కృషి చేస్తుండటం వల్ల సామూహికంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో కెఎం లూకూస్, యుపిఎ అధ్యక్షుడు ఎపీ కీర్తి కుమార్, కార్యదర్శి జి.జేమ్స్ కోశాధికారి బి.చిట్టిబాబు, సురేష్ పాస్టర్, కార్యదర్శి సరోత్తం రెడ్డి, ఫౌండింగ్ కమిటీ బి.సదయ్య గౌడ్, కె.జాన్సన్, కోబ్, ఆరేపల్లి జోసెఫ్, నిమ్మల అశోక్, బాదే ప్రసాద్, కోటి, బొంకూకి షద్రక్, మధు, శ్యాం తదితరులున్నారు.

# వైభవంగా అన్నకూటోత్సవం

**ధర్మపురి, ప్రభాతవార్త :**

శ్రీలక్ష్మీనరసింహస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అన్నకూటోత్సవంలో భాగంగా స్వామివారికి పలు రకాల వంట పదార్థాలు, పండ్లతో నివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుషసూక్తం, శ్రీసూక్తం, షోడషోపచార పూజలు, సహస్ర నామార్చన, రుద్రాబిషేకం, పంచోపనిషత్తులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తులసి అర్చన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోండి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

నామాపూర్ గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ వెల్మల విజయ రాంరెడ్డి, ఎంపిటిసి చిట్టబోయిన లలిత దేవేందర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఇంకా పదకొండు రోజులు కొనసాగుతుంది కావున ప్రజలందరూ వినియోగించుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండవేణి తిరుపతి, కోఆప్షన్ మెంబర్ మధు, వార్డు సభ్యులు రవి, నాయకులు రాజు, నారాయణ, వైద్య సిబ్బంది, ఎంపిడివో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రాజెక్టు ప్రదర్శన



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

రాష్ట్రస్థాయిలో జరిగిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు పోటీలకు గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వృక్షశాస్త్రం, భౌతికశాస్త్రాలకు సంబంధించిన ప్రాజెక్టులు రా ష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. వృక్షశాస్త్రం ప్రాజెక్టును మే రెండో తేదీన రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించి ప్రశంసా పత్రాలు పొందారు. భౌతికశాస్త్రం ప్రాజెక్టును మే మూడో తేదీన రాష్ట్రస్థాయిలో ప్రదర్శించి ప్రశంసాపత్రాలు పొందారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.కృష్ణమూర్తి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా గంగమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని పోతుగల్ గ్రామంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు వివిధ హోదాల్లో ఉన్న మండల, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొనగా వారందరికీ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భకు_లు ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ గౌతంరావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



**వెల్గటూర్,ప్రభాతవార్త :** ఇటీవల అకాల వర్షాలతో తడిసిన ప్రతిధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని,రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎంపిపి కునమల్ల లక్ష్మి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ రైతులకు భరోసానిచ్చారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావుపేట,ముత్తునూర్,రాంనూర్,తాళ్లకొత్తపేట,చెగ్యాం గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి కునమల్ల లక్ష్మి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యంతో రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు చెప్పడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతులు అధైర్యపడవద్దని తడిసిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసే విధంగా మంత్రి చర్యలు చేపడుతున్నట్లు రైతులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,సర్పంచ్‌లు ఆగండ్ల తిరుపతి,అనుమాల తిరుపతి,బొడుక మంజుల-గంగయ్య,ద్యావనపల్లి లక్ష్మిఎల్లయ్య,రామిల్ల లావణ్యసనీల్,పార్టీ యూత్ విభాగం అధ్యక్షులు బిడారి తిరుపతి,కుస మధుకర్ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఇఇఇ విద్యార్థుల ఫ్లాష్ మాబ్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇఇఇ విభాగం వారు నిర్వహించబోతున్న ఆవిష్కార్ - 2౩23 జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక, క్రీడల సదస్సు సందర్భాన్ని పురస్కరించుకుని ఇఇఇ చదువుతున్న విద్యార్థులు బుధవారం ఇంజనీరింగ్ కళాశాల ఆట స్థలంలో ఫ్లాష్ మాబ్ దిగ్విజయంగా నిర్వహించారు. ఇట్టి ఫ్లాష్ మాబ్ లో విద్యార్థులు చేసిన వివిధ రకాల నృత్యాలు చాలా ఆకర్షణీయంగా ఉండి ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ ఫ్లాష్ మాబ్ లో విద్యార్థులందరూ ఆనందంతో, ఎంతో ఉత్సాహంతో కేకలు వేస్తూ తిలకించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల చదువుతోపాటు ఇతర కో కరిక్యూలర్ ఆక్టివిటిస్ లో పాల్గొనుట వలన నృత్యాలు నైపుణ్యాలే కాకుండా శారీరక శ్రమ,మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తామని, చదువుతో పాటు తీరిక సమయంలో ఆటపాటలతో పాల్గొనడం వలన వివిధ రకాలైన నైపుణ్యాలు కలిగి ఉందురని, ఈ ఆటపాటల ద్వారా సమాజంలో ఉన్నటువంటి దుర్గుణాలను నిర్మూలించే విధంగా ఫ్లాష్ మాబ్ నృత్యాలు ఉండాలని విద్యార్థులను కోరారు. ఇలాంటి ఆక్టివిటిస్‌లో పాల్గొనడం వలన విద్యార్థులు చదువులో చురుకుదనంగా ఉంటారని తెలిపారు. చివరగా ఇఇఇ విభాగాధిపతి పి. ఓదెలు యాదవ్ మాట్లాడుతూ.... విద్యార్థుల్లో ఇమిడిఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీయుటకు ఈ ఫ్లాష్ మాబ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా ఉండి విద్య పట్ల కూడా ఆసక్తి పెపొందించుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాద్ రాజు, శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహా రెడ్డి, అకాడమిక్ ఇంచార్జి డాక్టర్ సిహెచ్ శశికాంత్, మీడియా ఇంచార్జి గొంటి రమేష్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ ఫ్లాష్ మాబ్‌లో వివిధ డిపార్ట్‌మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ప్రకాష్ దంపతులకు ఘన సన్మానం



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో 37 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తలారి ప్రకాష్ చైన్‌మెన్ గా రిటైర్‌మెంట్ ఆయన సందర్భంగా ప్రకాష్ దంపతులను తహశీల్దార్ కె. రమేష్ పూలదండ వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ... ప్రకాష్ ఓదెల మండలం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆయన ప్రత్యేకంగా విద్యార్థులకు సర్టిఫికేట్లు తొందరగా ఇచ్చేవాడని, ప్రజలతో ఎంతో మమేకంగా ఉండేవాడని, 37 సంవత్సరాలుగా ఒకే కార్యాలయంలో పనిచేయడం తన వ్యక్తిత్వానికి నిదర్శమని ప్రకాష్ కు సహకరించి తన విజయానికి కృషి చేసిన తన భార్యకు ప్రత్యేక అభినందనలు అని, ప్రకాష్ ప్రజలకు సేవలు చేసినవి మర్చిపోలేనివని వారు కొనియాడారు. ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో వారి శేష జీవితం కొనసాగాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, ఎంపిడివో జి. సత్తయ్య, డిప్యూటి తహశీల్దార్ అనిల్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిఓ వాజీద్, ఆర్‌ఐలు రాజేందర్, నర్సింగ రావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, తీర్థాల రాజారం, బోడకుంట నందయ్య, గోలి చంద్రమౌళి, విఆర్ఏలు, తదితర నాయకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**కోరుట్ల, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని, నేరస్థులను గుర్తించడంలో పరోక్షంగా కీలకపాత్ర పోషిస్తాయని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని భీమునిదుబ్బలో 8సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణలో పరోక్షంగా భాగస్వాములనై రాజు అనే వ్యక్తిని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా భీమునిదుబ్బంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత, నేరాల నియంత్రణ, నేరల చేదన సులభంగా జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టులో నిరూపించవచ్చని, ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార ్యక్రమంలో కోరుట్ల ఎస్సై సతీష్‌కుమార్, కౌన్సిలర్ బాబా, సిబ్బంది పాల్గొన్నారు.



## ధృవపత్రాలు లేని
# డిజీల్ ట్యాంకర్ పట్టివేత

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్ర సంపత్ రెడ్డి అనే వ్యక్తి వీణవంక మండలంలోని వివిధ ఇసుక క్వారీలలోని వాహనాలకు ఎటువంటి ఆధారాలు లేని డీజిల్ సరఫరా చేస్తున్నాదన్న సమాచారం మేరకు డిజీల్ ట్యాంకర్ ను పట్టుకుని తనిఖీ చేయగా ఎలాంటి ధృవ పత్రాలు చూపించనందున తదుపరి చర్యల నిమిత్తం పౌర సరఫరా అధికారులకు అప్పగించి కేసు నమోదు చేయడం అయ్యిందని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.



# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వైఎస్సార్ టీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ అన్నారు. పట్టణంలో పంట నష్టపోయిన రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వరంగల్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరాలకు పదివేల రూపాలయ చొప్పున నష్టపరిహారం చెల్లిస్తానని ఇప్పటి వరకు ఊసేలేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమా చేయాలని, పూర్తి స్థాయిలో పంట నష్టపోయిన రైతులకు రూ. 50వేలు ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను
# క్రమబద్దీకరించాలి



**కోరుట్ల, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాల నుండి జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా విధులు కొనసాగిస్తున్నారని, వారిని క్రమబద్ధీకరించకపోవడం సరికాదని కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. పట్టణంలో గత 6రోజులుగా కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. జూనియర్ కార్యదర్శులకు సీనియర్ పేస్కేల్ వర్తింపజేయాలని, ఓపీఎస్‌లను జేపీఎస్సీలుగా కన్వర్ట్ చేసి వెంటనే రెగ్యూలర్ చేయాలన్నారు. గ్రామాల్లోని గ్రామ పంచాయితీ పాత్ర కీలకమని, ఇప ్పటివరకు కార్యదర్శులపై చిన్నచూపు చూడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, బీజేపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త:** విద్యుత్ భద్రత వారోత్సవాల కరపత్రాలను పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో బుధవారం విడుదల చేశారు. కోరుట్ల సబ్ డివిజన్ పరిధిలోని కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ విదు ్యత్ శాఖ ఉద్యోగులతో విద్యుత్ భద్రత వారోత్సవాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి డిఈ తిరుపతి, ఎంఆర్‌టీ రవీందర్‌లు మాట్లాడుతూ విద్యుత్ అవసరాలు రోజురోజకు పెరుగిపోతున్న దృష్ట్యా భద్రతకు రాజీపడకుండా ఉద్యోగులు, వినియోగదారులు తమ ఇండ్లలో ఐఎస్ఐ మార్క్ ఉన్న ఉపకరణాలు వాడాలని, ఇల్లు, పరిశ్రమలు, రైతుల మోటర్ల వద్ద ఎర్తింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమత్తుల ఫ్యూజుల రైతులు తాకరాదని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎక్కడైన పోల్స్ విరగడం, లైన్స్ తెగడం జరిగితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఉద్యోగులు విధిగా ఎర్త్‌రాడ్స్ వాడాలని, విద్యుత్ కంచెలను గుర్తించాలని, తాజ్‌లైన్‌లు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గౌడ కులస్థులకు ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా గీతన్న భీమా ప్రకటించినందుకు రాజన్న సిరిస్లిల్ల జిల్ల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిదుర గోవర్ధన్ గౌడ్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కుతు ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుడు కుటుంబం రోడ్డున పడకుండా 5లక్షల ప్రమాద భీమా ఎంతో తోడ్పతుందని అన్నారు. కేసిఆర్, కేటిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. చెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు కాలు, చేతు వీరిగిన అంగవైకల్యం చెందిన కుటుంబానికి భీమా వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవలని అన్నారు. భీమా వర్తింప చేయాలని అధికారలుకు ఆదేశించిన నేపథ్యంలో గౌడ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల అమరేందర్ గౌడ్, లక్ష్మినారయణ ,బాలగౌడ్, రమేష్, లక్ష్మన్, రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పాముల దేవయ్య, శ్రీధర్, శ్రీనివాస్, అకుల శ్రీనివాస్, సంతోష్, కార్తిక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలంటూ నరసింహస్వామికి విన్నపం

ధర్మపురి, ప్రభాతవార్త :



తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని వేడుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ నియామకం మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ రెగ్యూలరైజ్ కాకపోవడంతో ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించి రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. చనిపోయిన ఓపీఎస్, జేపీఎస్ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తూ వారి కుటుంబాలకు కారుణ్య నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దల మనసులను మార్చి తమ డిమాండ్లను నెరవేర్చే విధంగా చూడాలని ధర్మపురి నృసింహస్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు మామిడిపల్లి మహేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరంతో ప్రజలకు మేలు

ఉట్నూర్,ప్రభాతవార్త:

కంటి వెలుగు శిబిరంతో ప్రజలకు మేలు జరుగు తుందని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్ రావు ఉన్నారు. ఉట్నూర్ మండ లంలోని ఘన్పూర్, గోండు గూడా గ్రామాలలో ఏర్పా టు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రజల మేలు కోసమే గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ యానివర్సరీ డే

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని బాలాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ యానివర్సరీ డే జరుపుకున్నారు. 2022 మార్చి నుంచి 2023 ఏప్రిల్ వరకు పిల్లలకు ఏమైనా చదువు చెప్పారో లేదు వాటిని పరీక్షించడానికి తల్లిదండ్రులను పిలిపించి యానివర్సరీ డే జరుపుకున్నారు. పిల్లలకు ఆట వస్తువులు ఇచ్చి వారికి ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పి సునంద, అయమ్మ, పిల్లల యొక్క తల్లులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ వికాస్ ద్వారా భగవద్గీత శ్లోక పారాయణ శిక్షణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని సిరిసిల్ల వికాస తరంగిణి అధ్వర్యంలో మంగళవారం ప్రజ్ఞా వికాస్ ద్వారా భగవద్గీత శ్లోక పారాయణ శిక్షణా కార్యాక్రమం నిర్వహించడం జరిగిందని సమన్వయ కర్త పెద్ది రాజ్యలక్ష్మి తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో స్వామి వారి ఆదేశానుసారం శిక్షణ తరుగుతులు జూన్ 15 వరకు 5వ తరగతి నుండి ఇంటర్ చదివే విద్యార్ధులకు భగవద్గీత శ్లోక పారాయణం ,భజనలు నిర్వహించడం జరుగుతందని అన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

### ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు స్వామి

పెగడపల్లి, ప్రభాతవార్త :



ఆకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని, ఎకరానికి రూ.40 వేయిలు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి అన్నారు. మండలంలోని నందగిరి, ఐత్‌పల్లి గ్రామంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఆకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని, తేమ శాతం విషయంలో రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కోనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్‌రెడ్డి, అయితరవేని కొమురయ్య, సత్యనారయణ రెడ్డి, సుంకరి రవి తదితరులు ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కోనుగోలు చేస్తం

పెగడపల్లి, ప్రభాతవార్త :



ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కోనుగోలు చేస్తామని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్, కీచులాటపల్లి గ్రామాలలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ తడిసిన ధాన్యానికి కూడ మద్దతు ధర చెల్లిస్తామన్నారు ఈ కార్యక్రమంలో నంచర్ల సింగల్‌విండొ చైర్మన్ మంత్రి వేణు గోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, నాయకులు సురేంధర్ రావు, సాయిని రవి, రాజేశ్వర్ రావు, రాజశేఖర్ గౌడ్, పెద్ది సంతోష్ తదితరులు ఉన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

### ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి జలేంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు అకాల వర్షాలకు తడిసిన వరిధాన్యాన్ని బుధవారం పరిశీలించి రైతులకు సూచనలు చేసి తడిసిన ప్రతిధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని రైతులకు సూచనలు చేసిన గొల్లపల్లి మండల నాయకులు. గడిచిన తొమ్మిది ఏళ్లలో సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, వ్యవసాయ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని గొల్లపల్లి జెడ్పిటిసి జలేంధర్, ఎంపిపి నక్క శంకరయ్య అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిరంతరం శ్రమిస్తూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతన్నలకు బాసటగా నిలుస్తామని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ వెంకటరమణ, మార్కెట్ కమిటీ, ప్యాక్స్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కాప్రి గ్రామ నివాసి, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంతేల రవీందర్ లక్ష్మీ కాప్రి గ్రామంలో నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే జోగురామన్న హాజరయ్యారు. ఆయన వెంట జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ ఎంపీపీ తుల్లేల చంద్రయ్య హాజరయ్యారు.

## జర్నలిస్టుల సంఘం సమస్యలను పరిష్కరించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టు సంఘం సమ స్యలను వెంటనే పరిష్క రించాలని కోరు తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజానికి నాలుగో స్తంబంలాంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో గతల పాలకులు విఫలమయ్యారన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు సంఘం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేడిపట్ల సురేష్, షేక్ మెయిజ్, జిల్లా నాయకులు రిటైర్డ్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి, విఠల్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కిష్టపూర్ గ్రామ బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సోలంకి అజయ్ సోదరి వివాహానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్ర శేఖర్, బోథ్ మండల అధ్యక్షులు సుభాష్, సూర్య, నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్‌సింగ్, సోలంకి ప్రశాంత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రంజిత్, సింఘ్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బక్రే శేఖర్ ఉన్నారు.

# దేవాలయాల సమగ్రాభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం





- నాగారంలో శ్రీకోదండరామస్వామి ఆలయ పునఃప్రతిష్టాపన
- కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- వేడుకల్లో పాల్గొన్న మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, వినోదకుమార్, రమేష్‌బాబు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణలోని దేవాలయాల సమగ్రాభివృద్ధియే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందనీ రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని గుట్ట పై ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయ పునఃప్రతిష్టాపనకు ముఖ్య అతిధిగా విచ్చేసి, స్వామి కల్యాణమహోత్సవంలో పాల్గొని, ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణలో పురాతన ఆలయాలకుకు వైభవాన్ని తీసుకవచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే అన్ని దేవాలయాలకు దూపదీప నైవేద్యం ద్వారా నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైనా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయాభివృద్ధి కోసం ఇప్పటికే రూ.100 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు.ఆకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయారని, దానికి రైతులు దిగాలు చెందవద్దనీ అన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ ప్రాంతాన్ని రానున్న రోజుల్లో పర్యావరణ కేంద్రంగా తయారు చేసేందుకు కృసి చేస్తామన్నారు. అంతకుముందు మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణాకుంభంతో స్వాగతం పలికి, స్వామి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు,జడ్పీ చైర్మన్ న్యాలకొండ రాఘవరెడ్డి,ఎంపీపీ చంద్రయ్యగౌడ్,వైస్ ఎంపీపీ సుమలత,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.





## ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఆర్వి కర్ణన్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** జిల్లాలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ.... కల్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని రైతుకు అసౌకర్యం కలగకుండా వెను వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు సక్రమంగా రికార్డుల నమోదు జరగాలని, కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించడానికి వాహనాలను అందుబాటులో ఉండాలని అన్నారు. కేంద్రాల వద్ద అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని సంరక్షించేలా టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. సరైనా మాయిశ్చర్ వచ్చే వరకు ధాన్యాన్ని రైతులు ఆరబెట్టాలని తెలిపారు. కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. అదే విధంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవడంలో సమస్యలను సృష్టిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు ఎల్ఎండీ కాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాల, వృత్తివిద్యా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వికలాంగుల మనో వికాసానికి నేర్పిస్తున్న స్పీచ్ థెరపీ, వాయిస్ థెరపీ పద్ధతులను పరిశీలించారు. అనంతరం మానసిక వికలాంగులకు ఆటలు, నృత్యాలు వంటివి నేర్పించేందుకు సిబ్బందిని నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సురేష్, డిఆర్‌డిఓ శ్రీలత, సహకార శాఖ అధికారి శ్రీమాల, జిల్లా సంక్షేమ అధికారి కె. సబిత, తిమ్మాపూర్ తహశీల్దార్ కనకయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకే కొంటాం

- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్
- అన్నదాతలు ఆందోళన వద్దు.. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- రైస్ మిల్లర్లు ధాన్యం అన్‌లోడింగ్ వేగంగా చేసుకోవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో అకాల వర్షాలకు తడిసిన,రంగు మారిన దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ భరోసా ఇచ్చారు.బుధవారం కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. మామూలు వరి ధాన్యన్నికి చెల్లించినట్టుగానే తడిసిన ధాన్యన్నికి కూడ కనీస మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు.నిర్దేశిత తేమ శాతం 17 ఒక శాతం అటూ ఇటూగా ఉన్న కనీస మద్దతు ధర కొనుగోలు చేస్తామని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైస్‌మిల్లర్లు అన్నదాతలకు అండదండగా ఉండాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యంను వెంటనే అన్‌లోడ్ చేసుకోవలని మిల్లర్లకు అదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎస్‌వో జితేందర్ రెడ్డి, డిఎంసిఎస్‌సి జితేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



## కేసీఆర్ జిమ్మిక్కులకు మోస పోకండి

- మిడ్ మానేరు ముంపు బాధితుల పక్షాన బిజెపి పోరాడుతుంది
- ముంపు గ్రామాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



**వేములవాడ, ప్రభాతవార్త:** కేసీఆర్ జిమ్మిక్కులకు మోసపోవద్దని, మిడ్ మానేరు ముంపు బాధితుల పక్షాన బిజెపి పార్టీ పోరాడుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్నారు. బుధవారం మిడ్ మానేరు ముంపు గ్రామాల్లో పర్యటించి మిడ్ మానేరు ముంపు బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కొనసాగేది 5 నెలలేనని, మీరు గెలిపించిన ఎమ్మెల్యే జర్మనీకి వెళ్లిపోయాడన్నారు. కొదురుపాక కేసీఆర్ అత్తగారి ప్రాంతమని, మోసం చేయదని నమ్మి ఓట్లేసి సీఎంను చేస్తే మిమ్మల్ని నిండా ముంచిండని పేర్కొన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రారంభమై 17 ఏళ్లయినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కేసీఆర్‌కు యాడికి పోయినా ఓట్లేసి పచ్చి అబద్దాలు చెబుతాడన్నారు. కొండగట్టు, ధర్మపురి, రాజన్న ఆలయం, యాదాద్రికి వచ్చి ఓట్లేసి హామీలిస్తడు ఏదీ అమలు చేయడన్నారు. మిడ్ మానేరు బాధితులకు సాయం చేస్తానని హామీ ఇచ్చి 8 ఏళ్లయింది, బాధితులకు ఇంటికి రూ. 5లక్షలు ఇస్తానని మాట తప్పాడన్నారు. గతంలో నేడు ఇక్కడికి వచ్చి డబుల్ బెడ్‌రూం రాని వాళ్ల లిస్ట్ పంపండి, కేంద్రంతో మాట్లాడి సాంక్షన్ చేయిస్తానని చెప్పిన, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపితే కేంద్రంతో మాట్లాడి మంజూరు చేయిస్తానని చెప్పిన, ఇంతవరకు ఆ ప్రతిపాదనలే ఇవ్వలేదన్నారు. మిడ్ మానేరు నిర్వాసితులవి న్యాయబద్దమైన డిమాండ్లని, మీ డిమాండ్లను పరిష్కరించేంత వరకు మీతో కలిసి పోరాడేందుకు బిజెపి సిద్ధంగా ఉంటుందన్నారు.

## మనోధైర్యానికి ప్రతీక
## మానసిక సమస్యల పరిష్కార వేదిక కిరణం

- పైలెట్ ప్రాజెక్టుగా జిల్లో అమలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** ఆత్మ స్థైర్యం కోల్పోయిన జీవితాల్లో నూతన ఆశలు చిగురించేలా కిరణం మానసిక సలహా కేంద్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తుందని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కలెక్టర్ చాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ రుపొందించిన పోస్టరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక అనారోగ్యాన్ని తొలి దశలోనే గుర్తించడం ప్రాథమిక చికిత్స,మానసిక మద్దతుగా ఒత్తిడి నిర్వహణ,మానసిక ఆరోగ్యం,సానుకుల ధోరణిని పెంచడం వంటి లక్ష్యాలతో మానసిక ఆరోగ్య సేవలను కిరణం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ అందిస్తుందని కలెక్టర్ వెల్లడించారు.ఆత్మహత్య ఆలోచన,డిప్రెషన,ఒత్తిడి ఆతృత నిరాశ భయాందోళనలు,పోస్టు ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్లు,మత్తు పదార్థలు,సంక్షోభ ప్రేరిపిత మానసిక సమస్యలు ,గృహ హింస మానసిక ఆరోగ్య మానసిక సమస్యలతో బాధ పడేవారి సమస్యల పరిష్కారానికి ఈ హెల్ప్ లైన్ సేవలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.రోగులకు కొలుకోనేంత వరకు ఫాలో అప్ కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని ప్రజలందరు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్‌రావు, సుపరిండెంట్ మురళీధర్,సైకాలజిస్ట్ పున్నంచందర్, శ్రీనివాస్,సతీష్, ప్రవీణ్, నయూమ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బోనాలకు హజరైన ఎమ్మెల్యే ఈటల

**వీణవంక, ప్రభాత వార్త** వీణవంక మండలం చల్లూరు గ్రామ గౌడ కులస్తులు గత రెండు రోజులుగా రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలు కొనసాగుతుండగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బుధవారం గ్రామ ఎల్లమ్మ వేడుకలకు హజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా బిజెపి నేతలు నర్సింహ రాజు, పెద్ది మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, గౌడ కులస్తులు కుమారస్వామి, బోంగోని సదానందం గౌడ్, గర్వందుల నారాయణ, నేతలు పుల్లూరి కుమార్, సురేందర్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.

**గాయపడ్డ గీత కార్మికున్ని పరామర్శించిన ఎమ్మెల్యే..:** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బొంగోని సదానందం గౌడ్ గతవారం రోజుల క్రితం తాటిచెట్టు మీద నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. బుధవారం తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల బాధితున్ని పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందించారు.

